


# విశ్వం వాయిస్

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 339 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | ఆదివారం | 28 జూలై 2024 | పేజీలు : 12 | వెల : 2/-

## ప్రజలకు చంద్రబాబు
# భారీ కానుక..
## ఇకనుంచి రూ.10 లక్షలు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ లో జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు స్వీకరించారు. షరా మాములుగానే ఆయన పరిపాలనను పరుగులు తీయిస్తున్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు తోడు ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. వచ్చే నెల 15వ తేదీన రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పిం చబో తున్నారు. దీన్ని విశాఖపట్నం నుంచి ప్రారంభిస్తారు. రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు తాజాగా చంద్రబాబు ప్రభుత్వం చంద్రన్న బీమా పథకంపై కీలక ప్రకటన చేసింది. 2014-19 మధ్య అధికారంలో ఉన్న సమయంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయగా ఇప్పుడు పరిహారాన్ని భారీగా పెంచింది. చంద్రన్న బీమా పరిహారం కింద గతంలో రూ.3 లక్షలు ఇచ్చేవారు. ప్రస్తుతం దీన్ని రూ.10 లక్షలకు పెంచారు. ప్రమాదవశాత్తూ మరణించినవారి కుటుంబాలకు ఈ మొత్తాన్ని అందజేస్తారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ పథకాన్ని ప్రకటించారు. చంద్రబాబుకు మరోవరం ప్రకటించిన నరేంద్రమోడీ లాయర్లు, విలేకర్లకు కూడా.. ప్రస్తుతం ఈ పరిధిలో ఉన్నవారితోపాటు త్వరలోనే న్యాయవాదులను, జర్నలిస్టులను కూడా తీసుకురాబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. కార్మికులు ఎవరైనా కేవలం రూ.15 చెల్లించి ఈ పథకంలో చేరొచ్చని, ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.10 లక్షలు అందిస్తామని చెప్పారు. దీంతోపాటు ఏపీ ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణంతోపాటు నెలనెలా మహిళలకు రూ.1500, ఉచిత గ్యాస్ సిలిండర్ తోపాటు డ్వాక్రా మహిళలకు ఇచ్చే రుణాన్ని రూ.10 లక్షలకు, వ్యక్తిగత రుణాన్ని రూ.5 లక్షలకు పెంచారు. ప్రభుత్వం ఏర్పాటైన తొలి వందరోజుల్లో వీటిని అమలు చేయాలనే కృతనిశ్చయంతో చంద్రబాబు ప్రభుత్వం ఉంది.

## ఆగస్ట్ పెన్షన్లపై చంద్రబాబు కీలక నిర్ణయం!!



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని లబ్ధిదారులందరికీ సకాలంలో ఆగస్టు పింఛన్ అందేలాగా ఏపీ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. పింఛన్ పంపిణీలో ఎటువంటి అవకతవకలకు చోటు లేకుండా పక్కాగా జరగాలని నిర్ణయించిన ఏపీ సర్కార్ ఆగస్టు నెల ఒకటవ తేదీ ఉదయం 6గంటలకు పింఛన్ పంపిణీ ప్రక్రియను ప్రారంభించేలా ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో రాష్ట్రంలో పింఛన్ పంపిణీ ప్రక్రియకోసం సిబ్బందిని కేటాయించి లబ్ధిదారులకు పింఛన్ అందించే కసరత్తును ప్రభుత్వ యంత్రాంగం

మిగతా 2లో..

## 'రెడ్‌బుక్' రహస్యం కాదు..
### 90 సభల్లో దాని గురించి చెప్పా
### మంత్రి లోకేష్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**
తాను ఇంకా రెడ్‌బుక్ తెరవకముందే జగన్ గగ్గోలు పెడుతున్నారని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. ఢిల్లీ వెళ్లి మరీ ఆయన రెడ్‌బుక్‌కు ప్రచారం కల్పిస్తున్నారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల చివరి రోజైన నిన్న అసెంబ్లీ లాబీలో లోకేశ్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఢిల్లీలో జగన్ లేవనెత్తిన రెడ్‌బుక్ గురించి మాట్లాడడంపై స్పందించారు. రెడ్‌బుక్ అనేది రహస్యమేమీ కాదని, తన వద్ద ఆ పుస్తకం ఉన్నట్టు దాదాపు 90 సభల్లో

మిగతా 2లో..

## విద్యా కానుక యధాతధం
### మంత్రి నారా లోకేష్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. శాసన మండలిలో సభ్యుల ప్రశ్నలకు సమా ధానం ఇచ్చారు. రాష్ట్రంలో విద్యాకానుక పథకాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదన్నారు. గత ప్రభుత్వంలో విద్యా కొనుగోళ్లలో అక్ర మాలు జరిగాయని.. టెండర్లు పిలవకుండానే విద్యా కానుక కిట్ల పేరిట కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారన్నారు. అంతేకాదు విద్యాకానుక కింద ఇచ్చే బ్యాగ్‌ల నాణ్యతపై కూడా ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పారు మంత్రి లోకేష్ ఆంధ్రప్రదేశ్‌లో

మిగతా 2లో..

### చంద్రబాబు ఆర్థిక శ్వేతపత్రానికి
## బుగ్గన స్ట్రాంగ్ కౌంటర్




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**
ఏపీ ఆర్థిక పరిస్థితిపై నిన్న అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన శ్వేతపత్రంపై మాజీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మండిపడ్డారు. చంద్రబాబు విడుదల చేసిన

మిగతా 2లో..

## జగన్ లో ఓటమి తెచ్చిన మార్పు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**
జగన్ లో ఊహించని మార్పు. ముఖ్యమంత్రిగా జగన్ తీరు పైన అనేక విమర్శలు వినిపించాయి. ఓటమికి జగన్ శైలి ఒక కారణంగా విశ్లేషణలు ఉన్నాయి. ఇప్పుడు జగన్ లో అనూహ్య మార్పు కనిపిస్తోంది. గతం కంటే భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రిగా మీడియాకూ పూర్తి దూరం పాటించిన జగన్..ఇప్పుడు గంటల కొద్దీ మీడియా సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ నేతల కోసం కీలక నిర్ణయం దిశగా జగన్ అడుగులు వేస్తున్నారు. మాజీ సీఎం జగన్ లో పార్టీ శ్రేణులు కోరుకుంటున్న మార్పు మొదలైంది. ముఖ్యమంత్రిగా తమతో జగన్ మమేకం కావాలని నాడు కేడర్ కోరుకుంది. ఎమ్మెల్యేలు సైతం పలు సందర్భాల్లో జగన్ ను కలిసేందుకు ప్రయత్నించినా అప్పాయింట్ మెంట్ దొరకలేదు. నియోజకవర్గాల పనులను సైతం సీఎంఓలో కీలకంగా వ్యవహరించిన ధనుంజయ రెడ్డి నిర్ణయం మేరకే ఉండేది. ముఖ్యమంత్రిగా జగన్ ను కలిసే అవకాశం లేకపోవటం పైన ఎమ్మెల్యేలు పలు సందర్భాల్లో ఆగ్రహం వ్యక్తం చేసారు. ఫలితాల తరువాత ముఖ్యమంత్రి అయిన తరువాత జగన్ ప్రజలతో దూరంగా ఉన్నారు. పథకాల అమలు సమయంలో ఏర్పాటు చేసిన సభల్లో పాల్గొనటం మినహా ప్రజలతో మమేకం అయ్యేలా వ్యవహరించ లేదు. పూర్తిగా జగన్ నమ్ముకున్న సలహాదారులు...అధికారులే పాలనలో కీలకంగా వ్యవహరించారు. ఇది పార్టీ నేతలకు రుచించలేదు. ఇక...ఇప్పుడు ఓటమి తరువాత జగన్ లో మార్పు కనిపిస్తోంది. ఈ నెల రోజుల కాలంలోనే నాలుగు సార్లు మీడియా సమావేశాలు నిర్వహించారు.

మిగతా 2లో..

### మీకెందుకు
## సంఘీభావం ప్రకటించాలి?
### జగన్‌కు షర్మిల సూటి ప్రశ్న



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**
దేశరాజధానిలో తన ధర్నాకు కాంగ్రెస్ ఎందుకు సంఘీ భావం ప్రకటించలేదన్న మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ఎక్స్ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. "జగన్.. మీ ధర్నాకు సంఘీభావం ఎందుకు ప్రక టించాలి? పార్టీ ఉనికి కోసం ఢిల్లీలో కపట నాటకం ఆడినందుకా? వ్యక్తిగత హత్యకు రాజకీయ రంగు పులిమినందుకా? విభజన హక్కులు, ప్రత్యేక హెూదాను గాలికి వదిలేసినందుకా? మణిపూర్ ఘటనపై

మిగతా 2లో..

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ కొత్త రికార్డు !




**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:**
విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్) సరికొత్త రికార్డు సృష్టించింది. ఓవైపు ఈ చారిత్రక ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తున్న వేళ.. ఆ అవసరం లేదని గుర్తుచేస్తూ తమ సామర్థ్యాన్ని చాటి చెప్పింది. స్టీల్ ప్లాంట్ స్థాపన నుంచి ఇప్పటివరకూ ఉక్కు ఉత్పత్తిలో రికార్డు సృష్టించింది. తాజాగా కేంద్రమంత్రి కుమారస్వామి సందర్శన తర్వాత ఈ రికార్డు నమోదు కావడం విశేషం. 1990లో పూర్తిస్థాయిలో ఉత్పత్తి ప్రారం భించిన తర్వాత ఇప్పటి వరకూ 100 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసి వైజాగ్ స్టీల్ ప్లాంట్ అరుదైన రికార్డు అందుకుంది. ఇప్పటికే ఎన్నో సమస్యలు ఎదు ర్కొంటూ ప్రైవేటీకరణ జాబితాలో చేరిన ఈ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రభు త్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో ప్లాంట్ ఈ రికార్డు అందుకోవడం

మిగతా 2లో..

## మరోసారి మోడీపై విధేయత చాటుకున్న చంద్రబాబు..!



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**
గత ఎన్నికలకు ముందు చివరి నిమిషంలో టీడీపీతో పొత్తు పెట్టుకుని పోటీ చేసి విజయం సాధించిన బీజేపీతో సన్నిహిత సంబంధాల కోసం ఏపీ సీఎం చంద్రబాబు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా ప్రధాని మోడీపై చంద్రబాబు వీర విధేయత ప్రదర్శిస్తున్నారు. రాష్ట్రా నికి కేవలం రెండే మంత్రి పదవులు విదిలించినా, నేరుగా నిధులు ఇచ్చేందుకు కేంద్రం ముందుకు రాకపోయినా చంద్రబాబు మాత్రం ప్రధాని మోడీపై విధేయత మాత్రం కొనసాగిస్తున్నారు. ఇవాళ ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ భేటీలో చంద్రబాబు ఏపీ సీఎం హెూదాలో పాల్గొ న్నారు. అయితే ఇదే భేటీకి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు సహా పలువురు విపక్ష ముఖ్యమంత్రులు హాజరు కాలేదు. అలాగే ఎన్డీయేలో కీలక భాగస్వామి అయిన నితీష్ కుమార్ సైతం హాజరు కాలేదు. ఆయన తరఫున ప్రతినిధుల్ని మాత్రమే పంపారు. అయినా చంద్రబాబు మాత్రం

మిగతా 2లో..

## లా విద్యార్థినిని మత్తులో దించిన దంపతులు



భర్త అరాచకానికి పాల్పడుతుంటే భార్య సహకారం
వీడియోలు, ఫొటోలు తీసి బ్లాక్‌మెయిల్
నిందితులు ఇద్దరూ న్యాయ విద్య అభ్యసిస్తున్న వారే
బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కటకటాల్లోకి

**కర్నూల్, విశ్వం వాయిస్ న్యూస్:**
స్నేహితురాలని నమ్మి ఇంటికొచ్చిన యువతికి గంజాయిని అలవాటు చేయడమే కాక, భర్త అఘాయిత్యానికి పాల్పడుతుంటే సహకరించింది. ఆపై ఫొటోలు, వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్ చేసింది. బాధితురాలు, నిందితులు ఇద్దరూ కూడా న్యాయవిద్య అభ్యసిస్తుండడం గమనార్హం. తిరుపతి జిల్లాలో జరిగిన ఈ ఘటన కలకలం రేపింది. పోలీసుల కథనం

మిగతా 2లో..

### సీహెచ్ వెంకయ్య చౌదరి
## టీటీడీ అదనపు కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు



**తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్:**
తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. గురువారం నాడు 65,980 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 27,441 మంది తలనీ లాలు సమర్పించారు. తమ మొ క్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 4.21 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 26 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు

మిగతా 2లో..

### ఏటీఎంలలో పెట్టాల్సిన
## రూ.2 కోట్లతో పరారీ..

గుర్తుపట్టకుండా గుండు గీయించుకున్న నిందితుడు
నిందితుడు అశోక్ అరెస్ట్..
రూ.2 కోట్ల 20 లక్షల 50 వేలు స్వాధీనం..



**రాజమండ్రి, విశ్వం వాయిస్ న్యూస్:**
ఏటీఎంలలో నింపాల్సిన డబ్బులతో ఓ ఉద్యోగి పరారయ్యాడు.. ఏకంగా రూ.2 కోట్ల 20 లక్షలకు పైగా క్యాష్‌తో కనబడకుండా పోయాడు.. అంతేకాదు.. గుండు గీయిం చుకున్నాడు.. కానీ, కేవలం 12 గంటలు కూడా గడవకముందే పోలీసులకు చిక్కాడు.. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. రాజమండ్రి పోలీసులకు చిక్కిన ఘరానా దోపిడికి పాల్పడిన హిటాచీ క్యాష్ మేనేజ్ మెంట్ సంస్థ ఉద్యోగి వాసంశెట్టి అశోక్.. ఏటీఎంల్లో నింపాల్సిన రెండు కోట్ల 20 లక్షల 50 వేల రూపాయలతో అశోక్ పరారయ్యాడు..

మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## ఆగస్ట్ పెన్షన్లపై చంద్రబాబు కీలక నిర్ణయం!!

చేస్తోంది. ఏపీలో ప్రతిపక్ష పార్టీకి పింఛన్ల పంపిణీ విషయంలో ఎటువంటి విమర్శలకు తావివ్వకుండా తగిన జాగ్రత్తలతో పింఛన్ పంపిణీ చేయాలని చంద్రబాబు సర్కార్ నిర్ణయించింది. కచ్చితంగా ఒకటవ తేదీ తెల్లవారుజామున ఆరు గంటల నుంచి ఈ ప్రక్రియను ప్రారంభించాలని ఒకటవ తేదీన పెన్షన్లు పంపిణీ మిస్ అయిన లబ్ధిదారులకు రెండవ తేదీ ఉదయాన్నే పింఛన్ అందేలా చూడాలని సూచనలు చేసింది.

ఆగస్ట్ 1న ఆరు గంటలకే పింఛన్ పంపిణీ షురూ

అంతేకాదు పింఛన్ పంపిణీలో నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపైన కఠినచర్యలు తప్పకుండా ఉంటాయని ఇప్పటికే ఉన్నతాధికారులు తేల్చిచెప్పారు. ఇదే సమయంలో పింఛన్లు తీసుకునే లబ్ధిదారులంతా ఆగస్టు ఒకటవ తేదీ నాటికి తమ స్వగ్రామాల్లో ఉండాలని అధికారులు సూచించారు. ఇక పింఛన్ల పంపిణీ నేపథ్యంలో సెర్ప్ సీఈవో ఈ మేరకు కీలక సూచనలు చేశారు. పింఛన్లు పంపిణీ లో ఆగస్టు 1 2024న పంపిణీ కోసం నియమించబడినసిబ్బంది 6గంటలకే పంపిణీని ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

పంపిణీ ఇలా

మొదటి రోజు 99% పంపిణీ పూర్తి కావాలని, సాంకేతిక సమస్యలు తలెత్తితే రెండవ రోజు పంపిణీ చేయాల్సి ఉంటుందని అంతకుమించి పంపిణీ సమయం పొడిగింపు ఇవ్వబడదని పేర్కొన్నారు. మొదటి రెండు రోజుల పెన్షన్ పంపిణీ పైన అన్ని గ్రామాలలో ప్రెస్ మరియు సోషల్ మీడియా తో పాటు బహిరంగ ప్రదేశాలలో చాటింపు ద్వారా ప్రజలందరికీ తెలియజేయాలని ప్రతి పింఛనుదారునికి ఈ సమాచారం అందించాలని సూచించారు.

చెల్లింపులపై సెర్ప్ సీఈవో

90కంటే ఎక్కువ మంది పింఛన్ దారులు ఒకే సిబ్బందికి మ్యాప్ చేయబడినచోట అటువంటి మ్యాపింగ్ లు తగ్గించాలని, ఈ ప్రక్రియ నేడు పూర్తి చేయాలని ఆదేశించారు. సెక్రటేరియట్ వారిగా పెన్షన్ మొత్తాలు ఇప్పటికే అన్ని ఎంపీడీవో, కమిషనర్లకు పంపబడ్డాయని ఈ మొత్తాలు 31-7-2024న సెక్రటేరియట్ బ్యాంకు ఖాతాలకు జమ చేయబడతాయన్నారు. ఇక బ్యాంకు ఖాతాలో జమైన నగదును 31వ తేదీన విత్డ్రా చేయాలని, ఒకటి, రెండవ తేదీలలో చెల్లింపులు చేయాలన్నారు.

మిగిలిన మొత్తం మళ్ళీ ఆన్లైన్ లో చెల్లించాలి

రెండవ తేదీన చెల్లింపు పూర్తి అయిన తర్వాత లబ్ధిదారులకు చెల్లించకుండా మిగిలిపోయిన మొత్తాన్ని రెండు రోజులలోపు సెర్ఫ్ కి తిరిగి చెల్లించాలని పేర్కొన్నారు. చెల్లించని పింఛన్లు అన్నింటిని చెల్లించని కారణాలు సంక్షేమ సహాయకులు 5వ తేదీన లేదా అంతకుముందు ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఎంపీడీవోలు మరియు కమిషనర్లు మీ సెక్రటేరియట్ పరిధిలో ప్రతి గంట ప్రాతిపదికన పంపిణీని పర్యవేక్షించాలని మొదటి రోజునే పంపిణీ మొత్తం పూర్తి చేసేలా చూసుకోవాలని పేర్కొన్నారు.

## 'రెడ్‌బుక్' రహస్యం కాదు..

చెప్పానని గుర్తు చేశారు. తప్పుచేసిన వారందరి పేర్లు అందులో చేర్చి చట్టప్రకారం శిక్షిస్తామని అప్పట్లో చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నట్టు లోకేశ్ స్పష్టం చేశారు. నిజానికి తానింకా రెడ్‌బుక్ తెరవనే లేదని లోకేశ్ పేర్కొన్నారు. గతంలో జగన్ ఒకసారి ఢిల్లీ వెళ్లినప్పుడు దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు 'భారతరత్న' ఇవ్వాలన్న అంశంపై స్పందించమని జాతీయ మీడియా కోరితే.. విజయసాయిరెడ్డి మాట్లాడతాడంటూ వెళ్లిపోయిన జగన్ ఇప్పుడు అదే మీడియాను బతిమాలి పిలిపించుకుని మరీ రెడ్‌బుక్‌కు ప్రచారం కల్పిస్తున్నారని చెప్పారు. గత ఐదేళ్లలో రెండంటే రెండుసార్లు ప్రెస్‌మీట్లు పెట్టిన జగన్, ఎన్నికల్లో ఓటమి తర్వాత గత నెల రోజుల్లో 5 ప్రెస్‌మీట్లు పెట్టారని లోకేశ్ ఎద్దేవా చేశారు. అక్కడ మాట్లాడే అబద్ధాలేవో అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే తాము సమాధానం ఇస్తామని చెప్పారు.

## విద్యా కానుక యథాతథం

విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో విద్యా కానుక పథకాన్ని అమలు చేసి తీరుతామని.. ఈ విషయంలో ఎలాంటి సందేహాలు అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. విద్యా కానుకపై శాసనమండలిలో సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. విద్యార్థులకు విద్యా కానుక కింద ఇచ్చిన బూట్ల సైజుల్లో తేడాలు ఉంటే.. అదే స్కూల్, మండల స్థాయిలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో మార్చుకునే వెసులుబాటు కూడా కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వం విద్యా కానుకలో విద్యార్థులకు అందజేసిన బ్యాగ్‌లు నాణ్యతా లోపం కారణంగా చిరిగిపోయాయని.. తమ ప్రభుత్వం బ్యాగ్‌ల నాణ్యతపై ఫోకస్ పెడుతుందన్నారు. గత ప్రభుత్వం విద్యా కానుక కింద ఇచ్చి బ్యాగ్‌లు, బెల్టులపై పార్టీ రంగులు వేసుకుందన్నారు మంత్రి. తాము మాత్రం ఆ పని చేయబోమని.. విద్యా కానుక కిట్లపై పార్టీల రంగులు ఉండకూడదన్నారు. అలాగే విద్యార్థులకు అందించే యూనిఫాం ఏ రంగులు ఉంటే బాగుంటుంది? అనే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించామన్నారు. గత ప్రభుత్వం 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యాకానుక కింద అందించే కిట్లను టెండర్లు లేకుండా కొనుగోలు చేసిందన్నారు మంత్రి. గత ప్రభుత్వం 2021-22లో విద్యా కానుక పథకాన్ని 46,22,795 మంది విద్యార్థులకు అందిస్తే.. 2023-24 నాటికి వారి సంఖ్య 38.26 లక్షలకు తగ్గిందన్నారు మంత్రి లోకేష్. ఈ లెక్కల్ని బట్టి చూస్తే.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య సుమారు 7.90 లక్షలు తగ్గినట్లు భావించాలన్నారు. కానీ ఈ పథకానికి చేసే ఖర్చు మాత్రం రూ.253 కోట్లకు పెరగడం విచిత్రంగా ఉందన్నారు. విద్యాకానుక కిట్‌ల కొనుగోలులో అక్రమాలు జరగడంతో ఈ ధరలు పెరిగాయన్నారు. ఈ వ్యవహారంపైనా విచారణకు ఆదేశిస్తామన్నారు. ఈ విషయంలో సంబంధం ఉన్న అధికారులపైనా కఠినచర్యలు తప్పవన్నారు. తల్లికి వందనం కార్యక్రమంపైనా స్పష్టత ఇచ్చారు. ఇప్పటికే ఈ పథకంపై ప్రభుత్వం తరఫున ప్రకటన చేశామని.. అయినా కొందరు దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు.. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పథకం అమలుకు సంబంధించి విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. తాము ఎన్నికల సమయంలో చెప్పినట్లుగానే సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌ల పంపిణీపై ఫిర్యాదులు వచ్చాయని.. ఈ అంశంపై ఏం చేయాలనేది చర్చించి ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.. ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు. మరోవైపు గత ప్రభుత్వం బైజూస్‌తో సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందంపైనా పరిశీలన చేస్తున్నామన్నారు మంత్రి. ఇలా గత ప్రభుత్వ నిర్ణయాలపై సమీక్ష చేస్తామని.. ఒకవేళ వాటి వల్ల ప్రయోజనం ఉంటుందని భావిస్తే యథావిధిగా అమలు చేస్తామని తెలిపారు.

## బుగ్గన స్ట్రాంగ్ కౌంటర్

శ్వేతపత్రం 30 పేజీలకు పైన ఉందని, వైట్ పేపర్ లో సమస్యలు చెప్పి, వాటిని తాము ఎలా పరిష్కరిస్తామో చెప్తారని, కానీ ఇది మాత్రం సమస్యలు చెప్పి చేతులెత్తేసి వెళ్లిపోయినట్లుందన్నారు. మిమ్మల్ని ఎన్నుకున్న ప్రజల ఆశలు నీరుగార్చి చేతులెత్తేసినట్లుందన్నారు. కాబట్టి ఇది శ్వేతపత్రం కాదని, సాకుపత్రం మాత్రమేనన్నారు. సూపర్ సిక్స్ హామీల్ని నమ్మి ప్రజలు ఎన్నుకుంటే ప్రభుత్వం తొలి ఓవర్లోనే డకౌట్ అయినట్లుందని బుగ్గన ఎద్దేవా చేశారు. 2.50 లక్షల కోట్లు తమకు అవసరముందని చంద్రబాబు చెప్పారన్నారు. జీతాలు, పెన్షన్లు, అప్పుల చెల్లింపు, సబ్సిడీలు, పీడీఎస్ సబ్సిడీ, ఆరోగ్య శ్రీ, డైట్, కేంద్ర పథకాలకు మ్యాచింగ్ వంటివి ఇందులో ఉన్నాయని, మీకు అపారమైన అనుభవం ఉందని కదా ప్రజలు ఎన్నుకుంది, మీరే చేతులెత్తేస్తే ఎలా అని ప్రశ్నించారు. ఇందులో ప్రజా భాగస్వామ్యం కావాలని అడగటం ఏంటని నిలదీసారు. ప్రజలు మీరెప్పుడు అమ్మఒడి ఇస్తారని, 18 ఏళ్లు దాటిన వారికి 1500 ఎప్పుడిస్తారో, రైతు భరోసా 20 వేలు ఎప్పుడిస్తారో అని ఎదురుచూస్తున్నారని బుగ్గన తెలిపారు. మీరు ఇవన్నీ పక్కనబెట్టి డకౌట్ చేసి మామూలుగా ఇవ్వాల్సిన పథకాలు కూడా ఇవ్వకుండా ఆలోచన చేద్దామంటే ఎలా అని అడిగారు. చంద్రబాబు పాలనలో దేశ స్థూల ఉత్పత్తిలో ఏపీ వాటా 4.47 శాతం, వైసీపీ ఐదేళ్ల పాలనలో 4.82. అంటే మీ కంటే ఎక్కువేగా అని ప్రశ్నించారు. పరిశ్రమలు, తలసరి ఆదాయంలోనూ వైసీపీ పాలనే మెరుగ్గా ఉందని గుర్తుచేశారు. టీడీపీ హయాంలో నేతలు సిండికేట్ గా మారి మద్యం ధరల్ని ఎమ్మార్పీ కంటే ఎక్కువగా అమ్మారు. కానీ వైసీపీ వచ్చాక ప్రభుత్వం తాము మద్యం ద్వారా తెచ్చిన ఆదాయం నాలుగు పథకాలకు ఖర్చుపెట్టిందన్నారు. మీరు మేథావులు అయితే ప్రభుత్వం మారినా ఎందుకు దాన్నే కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు.

గతంలో వైసీపీ ప్రభుత్వం అప్పులు చేస్తే రాష్ట్రం అప్పులపాలైందని టీడీపీ నేతలు, ఎల్లో మీడియా పదే పదే మాట్లాడరని, కథనాలు రాశారని కానీ ఇప్పుడు ప్రభుత్వం అప్పులు చేస్తే ఎందుకు మాట్లాడటం లేదని బుగ్గన ప్రశ్నించారు. వైసీపీ చేస్తే అప్పు, తాము చేస్తే నెప్పా అని బుగ్గన ప్రశ్నించారు. గతంలో కాగ్, ఇతర సంస్థల నివేదికలు అడ్డుపెట్టి అప్పుల గురించి ప్రశ్నించారని, ఇప్పుడూ అవే విషయాలు ఎందుకు మాట్లాడటం లేదన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఏడాదికి 21 శాతం చొప్పున అప్పులు పెరిగాయని, వైసీపీ పాలనలో 12.9 శాతం మాత్రమే పెరిగాయని బుగ్గన గుర్తుచేశారు.

## ఓటమి తెచ్చిన మార్పు

వారితో సమావేశం అవ్వటంతో పాటుగా విందుకు ఆహ్వానించారు. పార్టీ నేతలకు అందుబాటులో ఉంటున్నారు. త్వరలో పార్టీలో కింది స్థాయి నుంచి పూర్తి ప్రక్షాళన దిశగా జగన్ అడుగులు వేస్తున్నారు. ఇందు కోసం పార్టీ పదవుల్లోనూ మార్పులకు సిద్ధమయ్యారు. అదే విధంగా తన తాడేపల్లి నివాసంలోనే ప్రజాదర్బార్ ను ఆగస్టు తొలి వారం నుంచి ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఈ మేరకు సిబ్బందిని ఏర్పాటు చేసుకున్నారు. పార్టీ నేతల కోసం ప్రతీ రోజు సమయం కేటాయించాలని నిర్ణయించారు. ఆగస్టు 15 తరువాత జిల్లాల పర్యటనలకు జగన్ సిద్ధం అవుతున్నారు.

## సంఘీభావం ప్రకటించాలి?

కాంగ్రెస్ దేశవ్యాప్త ఉద్యమం చేస్తుంటే మీ నుంచి సంఘీభావం వచ్చిందా? మీ నిరసనలో నిజం లేదని తెలిసే కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉంది" అని షర్మిల తెలిపారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ కొత్త రికార్డు !

విశేషం. కేంద్రం ఇప్పటికే ఈ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రక్రియను వాయిదా వేస్తూ వస్తున్న నేపథ్యంలో 100 మిలియన్ టన్నుల రికార్డుతో ఆలోచనలో పడాల్సిన పరిస్థితి. తాజాగా స్టీల్ ప్లాంట్ ను సందర్శించిన కేంద్రమంత్రి కుమారస్వామి ప్రధాని మోడీ ఈ ప్లాంట్ కు 300 మిలియన్ టన్నుల ఉత్పత్తి టార్గెట్ పెట్టారని తెలిపారు. ఈ ఏడాది 7.2 మిలియన్ టన్నుల టార్గెట్ తో పనిచేస్తున్న ఈ ప్లాంట్ లో రెండు ఫర్నేస్ లు మాత్రమే పనిచేస్తున్నాయి. ముడిచమురు కొరతతో ఇబ్బందులు పడుతున్న ఈ ప్లాంట్ 100 మిలియన్ టన్నుల రికార్డుతో తమ సత్తా ఇంకా తగ్గలేదని నిరూపించినట్లయింది. కేంద్రం సహకారం అందిస్తే తిరిగి పుంజుకునే అవకాశాలు ఉన్నట్లు దీంతో నిరూపణ అయింది.

## విధేయత చాటుకున్న చంద్రబాబు..!

స్వయంగా హాజరై తన ప్రతిపాదనలు నీతి ఆయోగ్ ముందు ఉంచారు. అయితే ఇందులో మరో కోణం కూడా ఉంది. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చే సమయానికి ఏపీలో పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ముఖ్యంగా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. రాష్ట్రం భారీ ఎత్తున అప్పుల్లో కూరు కుపోయి ఉంది. ఇలాంటి కీలక సమయంలో నీతి ఆయోగ్ భేటీకి హాజ రవడం ద్వారా కీలక అంశాల్లో సహకారం అందుకోవాలనేది చంద్రబాబు ఉద్దే శంగా ఉంది. అదే సమయంలో ఎన్డీయేలో బీజేపీకి నమ్మకమైన మిత్రపక్షంగా కూడా చంద్రబాబు మరోసారి అందరినీ ఆకర్షించారు.

## మత్తులో దించిన దంపతులు

ప్రకారం కర్నూలు జిల్లా కల్లూరు మండలానికి చెందిన యువతి (22) నాలుగేళ్ల క్రితం తిరుపతి శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ కోర్సులో చేరింది. హాస్టల్‌లో ఉండి చదువు కుంటున్న క్రమంలో పుదిపట్లలో ఉండే సహచర విద్యార్థిని సదాశివం ప్రణవకృష్ణ (35)తో పరిచయం ఏర్పడింది. దీంతో తరచూ ఆమె ఇంటికి వెళ్లి వచ్చేది. ఈ క్రమంలో ప్రణవకృష్ణ భర్త కృష్ణ కిశోర్‌తోనూ బాధితురాలికి పరిచయం ఏర్పడింది. అతడు ఎస్వీయూ న్యాయ కళాశాలలో ఎల్ఎల్‌బీ చివరి సంవత్సరం చదువుతున్నాడు. గంజాయికి బానిసలైన ప్రణవకృష్ణ, ఆమె భర్త కృష్ణకిశోర్ ఇద్దరూ తమ ఇంటికి వచ్చే యువతికి కూడా దానిని అలవాటు చేశారు. ఆమె ఆ మత్తులో ఉండగా కృష్ణ కిశోర్ ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆ దృశ్యాలను ప్రణవకృష్ణ తన ఫోన్‌లో వీడియో తీసింది. వాటితో బాధితురాలిని బ్లాక్‌మెయిల్ చేస్తూ బంగారం నగలు లాక్కున్నారు. అక్కడితో ఆగక ఆ ఫొటోలు, వీడియోలను బాధిత యువతి సోదరుడు, ఆమెకు కాబోయే భర్తకు పంపి డబ్బులు డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులైన దంపతులిద్దరినీ అరెస్ట్ చేశారు. వారిద్దరినీ అధికారులు యూనివర్సిటీల నుంచి సస్పెండ్ చేశారు.

## కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు

శ్రీవారి సర్వ దర్శనానికి 14 నుంచి 18 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదాలు, పాలు, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు. కాగా- టీటీడీ అదనపు కార్యనిర్వహణాధికారిగా అపాయింట్ అయిన ఐఆర్ఎస్ అధికారి సీహెచ్ వెంకయ్య చౌదరి.. కొద్దిసేపటి కిందటే బాధ్యతలను స్వీకరించారు. అంతకుముందు ఆయన స్వామివారికి తలనీలాలను సమర్పించారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించు కున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న రంగనాయకులవారి మండపంలో టీటీడీ అర్చకులకు ఆయనకు వేదాశీర్వచనాలు పలికారు. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. శేషవస్త్రాన్ని బహూకరించారు. శ్రీవారి ఫొటో, అగరబత్తులు, గో ఉత్పత్తులను అయనకు అందజేశారు. తిరుమల క్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ శ్రీ భూ వరాహస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వెంకయ్య చౌదరి మాట్లాడారు. శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో టీటీడీ అదనపు ఈవోగా బాధ్యతలు స్వీకరించడాన్ని తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. టీటీడీ అదనపు ఈవోగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచం నలుమూలల నుండి శ్రీవారి దర్శనార్థం ప్రతిరోజు వేలాదిగా విచ్చేస్తున్న భక్తులకు మరింత సౌకర్యవంతం, స్నేహపూరకం, పారదర్శకంగా సేవలను అందిస్తామని వెంకయ్య చౌదరి హామీ ఇచ్చారు. టీటీడీలోని అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయ సేకరణ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శ్రీవారి ఆలయ సంప్రదాయాన్ని కాపాడేందుకు, భక్తులకు అత్యంత అంకితభావంతో సేవలందించేందుకు తగిన శక్తిని ప్రసాదించాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## రూ.2 కోట్లతో పరారీ..

హెచ్‌డీఎఫ్‌సీ దాన వాయిపేట బ్రాంచ్ నుండి డబ్బులు విత్ డ్రా చేసి బయట ఏటీఎం సెక్యూరిటీ కళ్లు గప్పి దోడ్డి దారిన పరారయ్యాడు అశోక్.. ఇక, హిటాచీ క్యాష్ మేనేజ్ మెంట్ సంస్థ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన రాజమండ్రి వన్ టౌన్ పోలీసులు.. ఆరు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, నిందితుడు అశోక్ డబ్బులతో సిఫ్ట్ కారులో ఉడా యించినట్లు సమాచారం సేకరించారు పోలీసులు.. కారును అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో వదిలి పరారయ్యాడు.. స్వగ్రామం కపిలేశ్వరం మండలం మాచర్ల మెట్ట గ్రామంలోని తన ఇంట్లో ఉన్న అశోక్ ను తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.. తనను ఎవరూ గుర్తుపట్టకుండగా ఉండే విధంగా గుండు చేయించుకుని ఊళ్లో తిరిగాడట అశోక్.. మొత్తంగా ఘటన జరిగిన 12 గంటల లోపే ఘరానా దోపిడీ కేసును ఛేదించారు రాజమండ్రి పోలీసులు.. దోపిడీ చేసిన రెండు కోట్ల 20 లక్షల 50 వేల రూపాయలతోపాటు కారు స్వాధీనం చేసుకున్నారు..

# అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు

**అత్యాచారానికి గురై గర్భం దాల్చిన 15 ఏళ్ల బాలిక**

**గర్భ విచ్ఛిత్తి వల్ల ప్రమాదమంటూ బాలిక, కుటుంబ సభ్యులకు వైద్యుల కౌన్సెలింగ్**

**గర్భాన్ని ఏం చేయాలన్న నిర్ణయాన్ని ఆమె తప్ప మరెవరూ తీసుకోలేరని అభిప్రాయపడిన ధర్మాసనం**



**అలహాబాద్ :** గర్భాన్ని కొన సాగించాలను కుంటే ఆ విషయాన్ని ప్రైవేటుగా ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టీకరణ గర్భాన్ని ఉంచుకోవాలా? తొలగించుకో వాలా? అనేది మహిళ ఇష్టమని అలహాబాద్ హైకోర్టు స్పష్టం చేసింది. 32 వారాల గర్భాన్ని తొలగించుకు నేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా 15 ఏళ్ల అత్యాచార బాధితురాలు ఒకరు కోర్టును ఆశ్ర యించారు. విచారించిన న్యాయ స్థానం పై వ్యాఖ్యలు చేసింది. బాధిత బాలిక తన గర్భాన్ని కొనసాగించి పుట్టే బిడ్డను దత్తతకు ఇవ్వాలనుకుంటే అలాగే చేయొచ్చని, అయితే ఈ విషయాన్ని వీలైనంత ప్రైవేటుగా ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేసింది. గర్భ విచ్ఛిత్తి వల్ల ప్రమాదం పొంచి వుందన్న వైద్యుల కౌన్సెలింగ్ తర్వాత బాలిక, ఆమె తల్లిదండ్రులు గర్భాన్ని కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. "ఆమె తన గర్భాన్ని తొలగించుకోవాలా? వద్దా? అన్న నిర్ణయాన్ని ఆమె తప్ప మరెవరూ తీసుకోకూడదని కోర్టు అభిప్రాయపడింది" అని జస్టిస్ శేఖర్ బీ సరఫ్, జస్టిస్ మంజీవ్ సుక్లాతో కూడిన ధర్మాసనం పేర్కొంది దిగ్భ్రాంతి గొలిపే దారుణాలకు, పరువు హత్యలకు ఆలవాలమైన పొరుగుదేశం పాకిస్థాన్‌లో మరో దారుణం జరిగింది. విడాకులకు దరఖాస్తు చేసిన మహిళ కాళ్లను ఆమె తండ్రి, మామలు కలిసి నరికేశారు. బాధ్యతలు మరచి తనను చిత్రహింసలకు గురిచేస్తున్న భర్త నుంచి విడిపోయేందుకు విడాకులు కోరడమే తన తప్పయిందని బాధిత మహిళ సోబియా బతూల్ షా పోలీసులకు తెలిపింది. కరాచీకి చెందిన బాధిత మహిళ తండ్రి సయ్యద్ ముస్తఫా షా, మామలు సయ్యద్ ఖుర్బాన్ షా, ఎహసాన్ షా, షా నవాజ్, ముస్తాక్ షా కలిసి గొడ్డలితో దాడిచేసి పరారైనట్టు సోబియా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఆమె అరుపులు విని వచ్చిన ఇరుగుపొరుగు వారు రక్తపు మడుగులో ఉన్న సోబియాను వెంటనే ఆసుపత్రికి తరలించారు. భర్త తనను నిత్యం వేధించేవాడని, ఇద్దరు పిల్లలను ఏనాడూ పట్టించుకోలేదని, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పినా పట్టించుకోలేదని సోబియా వాపోయింది. దీంతో అతడి నుంచి విడిపోవాలనుకున్న ఆమె విడాకులకు దరఖాస్తు చేసుకుంది. ఇది ఆమె తండ్రికి, మామలకు కోపాన్ని తెప్పించింది. భర్తపై కోర్టుకెక్కడం ద్వారా కుటుంబానికి చెడ్డపేరు తెస్తోందని భావించిన సోబియా కుటుంబం ఈ దారుణానికి పాల్పడింది.

# చంద్రబాబు అభ్యర్ధనకు కేంద్రం ఓకే..!!

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**
ఏపీకి కేంద్రం నుంచి మరో కీలక సమాచారం అందింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అభ్యర్ధనకు కేంద్రం ఆమోదం తెలిపింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత తొలిసారి ఏపీకి అదనపు ఐపీఎస్ ల కేటాయింపుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో జిల్లాల సంఖ్య పెంపు తరువాత పోలీసు అధికారుల సంఖ్య మరింత అవసరంగా మారింది. ముఖ్యమంత్రి ఈ మేరకు కేంద్రాన్ని అభ్యర్ధించారు. ఏపీకి అదనంగా 30 మంది ఐపీఎస్ అధికారులను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏపీలో నేడు, రేపు పలు జిల్లాల్లో.. కొత్త ఐపీఎస్ లు ఏపీకి భారీగా కొత్త ఐపీఎస్ లు రాబోతున్నారు. సీఎం చంద్రబాబు చేసిన అభ్యర్థన మేరకు కేంద్రం స్పందించి ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి 144 మంది ఐపీఎస్ లను కేటాయించారు. అయినప్పటికీ పోలీసుల కొరత మాత్రం తీరలేదు. పైగా విభజన తర్వాత ప్రభుత్వం 13 జిల్లాలను 26 జిల్లాలు చేసింది. దీంతో పాటు నిఘా వ్యవస్థ విభాగాల్లో, క్రైం విభాగాల్లో పోలీసు అధికారుల



కొరత తీవ్రంగా ఉంది. విభజన తర్వాత ఐపీఎస్ ల కొరతను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం తమకు పోలీసు సిబ్బందిని ఎక్కువ మందిని కేటాయించాలని కేంద్రాన్ని కోరినా ఫలితంలేకపోయింది. చంద్రబాబు అభ్యర్ధన జగన్ కూడా కేంద్రానికి లేఖ రాశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా చంద్ర బాబు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే హెూంశాఖ మంత్రి అమిత్ షాను కలిసి రాష్ట్రంలో ఐపీఎస్ ల కొరత, ఇతర అంశాలపై ఆయనకు వివరించారు. పైగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత నాలుగైదు సంవత్సరాల అనుభవం ఉన్న జూనియర్ ఐపీఎసలను ఎస్పీలుగా నియమించాల్సి వస్తోంది. దీనివల్ల జిల్లాల్లో లా అండ్ ఆర్డర్ సమస్యలతో పాటు కొన్ని ఇబ్బందికరమైన పరిస్థితులను ప్రభుత్వం ఎదుర్కొంటోంది. కేంద్రం ఆమోదం ఈ విషయాలు మొత్తం అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. సీఎం చంద్రబాబు విన్నపం మేరకు కేంద్ర హెూం శాఖ ఏపీకి ఐపీఎసల సంఖ్య పెంచింది. 144 మంది ఐపీఎసలున్న కేడర్ స్ట్రెంత్ ను 174కు పెంచింది. దాదాపు 30 మంది ఐపీఎసలను అదనంగా కేటాయించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. డైరెక్టర్ రిక్రూట్‌మెంట్ ద్వారా 121 మంది ఐపీఎసలు ఏపీల్లో విధులు నిర్వహించనున్నారు. 53 మందికి పదోన్నతుల ద్వారా ఐపీఎసలు కానున్నారు. ఇందులో 38 మంది వరకూ సెంట్రల్ డిప్యుటేషన్‌పై పని చేసే అవకాశం కల్పించారు. 23 మంది వరకూ స్టేట్ డిప్యుటేషన్‌పై వచ్చేందుకు కేంద్రం అనుమతిచ్చింది.

## 28 మంది న్యాయవాదులకు సరికొత్త శిక్షను విధించిన కేరళ హైకోర్టు

**కేరళ :** వినూత్నమైన శిక్ష విధించింది. ఆ న్యాయవాదులంతా కొట్టాయం బార్ అసోసియేషన్ కు చెందినవారు. గతేడాది వారు కొట్టాయంలో చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కు వ్యతిరేకంగా అసభ్య దూషణలు చేశారు. వారు కోర్టు ఆవరణలోనే అభ్యంతరకర నినాదాలు చేయడాన్ని కేరళ హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. కోర్టు ధిక్కరణగా భావిస్తూ సదరు న్యాయవాదులపై హైకోర్టు విచారణ చేపట్టింది. అయితే, ఆ 28 మంది న్యాయవాదులు క్షమాపణ చెప్పేందుకు తాము సిద్ధమని ప్రకటించారు. కానీ హైకోర్టు ధర్మాసనం అందుకు అంగీకరించలేదు. క్షమాపణ చెప్పి తప్పించుకుం దామనుకుంటే కుదరదు... క్షమాపణలు చెప్పి వెళ్లిపోవడం అనేది చాలా సులభమైన మార్గం... ఇప్పటి నుంచి మీరంతా ఆరు నెలల పాటు ఉచితంగా న్యాయ సేవలు అందించాలి... ఎవరి నుంచీ ఎలాంటి ఫీజులు వసూలు చేయకూడదు అంటూ తన ఆదేశాల్లో పేర్కొంది. ఆ 28 మంది న్యాయవాదులు కూడా కోర్టు ఆదేశాలకు సమ్మతి తెలిపారు. కోర్టు చెప్పినట్టు తప్పకుండా చేస్తామని, న్యాయవాద వృత్తిని కొనసాగించడానికి ఇదేమీ అడ్డంకి కాబోదని వెల్లడించారు.

# ఎడిటర్ వాయిస్

## కోటా కలహంలో బంగ్లా

ప్రభుత్వోద్యోగులు ఆర్ఎస్ఎస్‌లో చేరడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ లౌకికతత్వానికి విఘాతం. 1966 నుండి ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ సంబంధిత మంత్రిత్వ శాఖ గుట్టుచప్పుడు కాకుండా జారీ చేసిన ఉత్తర్వులు కొద్దిరోజుల క్రితం వెలుగులోకి వచ్చాయి. వాజ్‌పేయి ప్రభుత్వ హయంలో కూడా తీసుకోని ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడెందుకు తీసుకుందన్న విషయం చర్చనీయాంశంగా మారింది. గడిచిన పది సంవత్సరాల్లోనూ కేంద్రంలో అధికారంలోనే ఉన్న మోడీ ప్రభుత్వానికి అకస్మి కంగా ఆ ఉత్తర్వులు అభ్యంతరకరంగా కనిపిం చాయి? దాదాపు 58 సంవత్సరాలుగా ఉన్న నిషేధాన్ని ఎత్తివేసే ముందు కనీస చర్చను ఎందుకు జరపలేదు? పార్లమెంటు సమావేశాలు ఒకవైపు సమీపిస్తుండగా గుట్టుచప్పుడు కాకుండా ఉత్తర్వులు జారీ చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? ఈ ప్రశ్నలకు ఈ రోజు కాకపోయినా, భవిష్యత్తులోనైనా మోడీ ప్రభుత్వం జవాబు చెప్పక తప్పదు! తాజా లోక్‌సభ ఎన్నికల్లో సొంత మెజార్టీని కోల్పోయిన బిజెపి, త్వరలో జరగనున్న వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మత విద్వేషాలను రెచ్చగొట్టే అవకాశం ఉందన్న అంచనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మోడీ ప్రభుత్వం ఈ వివాదాస్పద నిర్ణయం తీసుకుందన్న వాదన సత్యదూరం కాదు. 1964 నాటి సర్వీసు రూల్స్ ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఏ రాజకీయ పార్టీ సభ్యత్వాన్ని కలిగిఉండకూడదు. అంతేకాదు. రాజకీయ కార్యకలాపాలకు ఉపయోగపడే ఎటువంటి ఆందోళనల్లోనూ పాల్గొన కూడదు. ఈ నిబంధనలను ఆధారం చేసుకునే 1966 నవంబర్ 30న కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్‌తో పాటు జమాతే ఇస్లామీలపై ఈ నిషేధ ఉత్తర్వులను జారీ చేసింది. 1970, 1980లలో ఈ ఆదేశాలకు సంబంధించిన మరిన్ని వివరణలను కూడా కేంద్రం విడుదల చేసింది. ఇప్పుడు ఈ జాబితా నుండి ఆర్ఎస్ఎస్‌ను మోడీ ప్రభుత్వం మినహాయించింది. ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణాలు ఏమిటి? ఆర్ఎస్ఎస్‌లో ఏమైనా మార్పు వచ్చిందా? ప్రజలను విభజించి రాజకీయ ఆధిపత్యాన్ని దక్కించుకోవాలన్న వ్యూహాన్ని ఏమన్నా మార్చుకుందా? 1948లో మహాత్మా గాంధీ హత్య, 1992లో బాబ్రీ మసీదు కూల్చివేతల సందర్భంగా ఏ విద్వేష విషాన్ని వెదజల్లిందో, ఆ దుర్మార్గపు భావజాలానికే ఇప్పటికీ కట్టుబడి ఉంది. నిజానికి అప్పటికన్నా మరింత ప్రమాదకరంగా మారింది. పది సంవత్సరాల అధికారాన్ని ఉపయోగించుకుని దేశం నలుమూలల చాప కింద నీరులా వ్యాపించింది. పాఠ్యపుస్తకాల్లో, సినిమా కథల్లో చేరింది. పొరుగువారిని అనుమానించే స్థితికి ప్రజలను చేర్చింది. ఇంత ప్రమాదం ముంచు కొస్తుంటే ఏమి మారిందని మోడీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది? 1925 సెప్టెంబర్‌లో విజయదశమి రోజున ఆర్ఎస్ఎస్ ఏర్పాటైంది. అప్పటికే జాతీయోద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో ఏర్పాటైన ఈ సంస్థ లక్ష్యం స్వాతంత్ర్య పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయడం కాదు. స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకోకపోవడమే దీనికి నిదర్శనం. కుల, మతాలకు అతీతంగా సాగిన భారత స్వాతంత్ర పోరాటాన్ని, భారత జాతీయ వాదాన్ని, దానిలో భాగమైన లౌకిక, ప్రజాస్వామ్య భావనలను ప్రారంభంలోనే వ్యతిరేకించింది. అసలైన భారత జాతీయ వాదానికి దూరమౌతూనే హిందూ జాతీయ వాదాన్ని పెంచి పోషి ంచింది. అంతటితో ఆగకుండా ముస్లింలు, క్రిస్టియన్లను లక్ష్యంగా చేసుకుని వారిపై విద్వేషాన్ని రెచ్చగొట్టింది. ఈ కారణంగానే స్వతంత్ర భారత దేశంలో మూడు సార్లు నిషేధానికి ఆర్ఎస్ఎస్ గురైంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# అమెరికాతో ఆయుధ ఒప్పంద విషాదం

**అమెరికా భారత్‌ల మధ్య ఇటీవల జరిగిన ఒక రక్షణ ఒప్పందం భారతదేశ స్వావలంబన శక్తిని దెబ్బ కొడుతున్నది. 'స్ట్రైకర్ వీల్డ్ ఇన్ఫాంట్రీ కంబాట్ వెహికల్' (ఐసివి-ఎనిమిది చక్రాల సాయుధ వాహనం. యుద్ధ రంగానికి పదాతి దళాన్ని, మందుగుండు సామగ్రిని తరలించడానికి వాడతారు) అనే అమెరికన్ ఆయుధ శకటాలను పెద్ద సంఖ్యలో కొనుగోలు చేయడానికి ఉద్దేశించిన ఒప్పందం ఇది. భారత సైన్యంలో కొన్ని పాత ఆయుధ శకటాలు ఉన్నాయి. అవి రష్యావి. వాటి స్థానంలో, దేశీయంగానే కొత్తవి అభివృద్ధి చేయడానికి, ఉత్పత్తి చేయటానికి మన రక్షణ మంత్రిత్వ శాఖ, డిఆర్‌డిఓ లు జయప్రదంగా కృషి చేస్తున్నాయి. కానీ ఇటీవల జరిగిన భారత్ అమెరికా ఒప్పందం వల్ల వీటి దేశీయ ఉత్పత్తి అగమ్యగోచరంగా మారింది. నిజానికి, అమెరికా భారత్‌ల మధ్య ఉండే ఉన్నత సాంకేతిక ఒప్పందాల ప్రకారం కొత్త ఆయుధాల ఉత్పత్తిని రెండు దేశాలూ కలిసి చేయాలి. పరిశోధనలూ కలిసి చేయాలి. ఇదంతా పక్కకు పోయి, అమెరికా మిలిటరీ హార్డ్‌వేర్‌ను భారత్ కొనడంగా లేదా ఇండియాలో ఉత్పత్తి చేసి ఇండియాకే అమ్మడంగా ఇది తయారైంది.**



ఉన్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇండియాకు మార్పిడి చేస్తున్నట్టుగా, మాటవరసకు చెప్పుకుంటూ, పాత ఒప్పందాలను బేఖాతరు చేస్తూ, అమెరికా తన దగ్గర ఉన్న ఆయుధాలను అమ్ముకొంటున్నది. భారతదేశం ఇంతకు ముందు కూడా అమెరికా దగ్గర ఆయుధాలు కొనేది. కానీ ఆధునికీకరణకు అవసరమైనంత మేరకే అది ఉండేది. ఆ విధంగా అపాచీ ఎటాక్ హెలికాప్టర్లు, చినోక్ హెవీ లిఫ్ట్ హెలికాప్టర్లు, సముద్రాలలో వాడే పి8 యాంటీ సబ్‌మెరైన్ ఎయిర్ క్రాఫ్టులు లాంటివి చాలా తక్కువ సంఖ్యలో కొనుగోలు చేసేవారు. కానీ ఇప్పుడు పెద్ద సంఖ్యలో చేస్తున్న కొనుగోళ్ల వల్ల, వీటిని ఇక్కడే అసెంబుల్ చేయటం లేదా ఉత్పత్తి చేయడం జరుగుతోంది. దీంతో దేశీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసి, ఉత్పత్తి చేసే ప్రక్రియలకు తలుపులు మూసుకున్నాయి.

హైటెక్ ఒప్పందాలు.. ఢిల్లీలో 2023 ఫిబ్రవరిలో జరిగిన ఇరు దేశాల జాతీయ భద్రతా సలహాదారుల సమావేశంలో స్ట్రైకర్ అమ్మకం ప్రస్తావనకు వచ్చింది. అంతకు ముందు సంవత్సరమే, భారత్ అమెరికాల 'క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇనీషియేటివ్' ప్రకటన ద్వారా ఇందుకు రంగం సిద్ధమైంది. 2023 నవంబర్లో జరిగిన ఇరు దేశాల రక్షణ విదేశాంగ మంత్రుల సమావేశం తర్వాత ఇచ్చిన ప్రకటనలో కూడా ఇది పొడసూపింది. అలాగే ఇరు దేశాల పారిశ్రామిక వర్గాలతో అమెరికా రక్షణ సలహాదారు ఆధ్వర్యంలో జరిపిన చర్చల తరువాత ఇటువంటి ప్రకటనే వెలువడింది. ఇదే పద్ధతులలో అనేక ఇతర ఒప్పందాలు కూడా జరిగాయి. ఉదాహరణకు, దేశీయ తేజ ఫైటర్ విమానం కోసం వాడిన ఎలక్ట్రిక్ జి ఈ 414 ఇంజిన్లు కానీ, త్వరలో రాబోయే, ఆయుధ సహిత ఆర్ క్యూ9 రిపర్లు, గార్డియన్ డ్రోన్లు లాంటి మిలటరీ కొనుగోళ్ళు కూడా ఇదే విధంగా జరిగాయి. ఈ అమ్మకాలు కొనుగోళ్ల వేడి చల్లారకుండా, ఈ 'బిగ్ టికెట్ డీల్స్' పదే పదే పతాక శీర్షికలకు ఎక్కుతూ వచ్చాయి. అమెరికా అవలంబించిన ఎత్తుగడల వల్ల ఈ ఒప్పందాల లోతుపాతుల్లోకి వెళ్లి, వివరాలను ఆలోచించుకునే సమయం, ఇతర అవకాశాలను బేరీజు వేసుకునే పరిస్థితి కూడా భారత్‌కు లేకుండా పోయింది. అమెరికా మీద ఆధారపడటం కొనసాగుతూ ఉండటంతో, డబ్బు లావాదేవీలు, సాంకేతిక బదిలీ అమెరికా తనకు బాగా అనుకూలంగా ఉండేట్టు మార్చుకోగలిగింది. స్ట్రైకర్ ఐసివి...స్ట్రైకర్ ఐసివి కి ప్రపంచంలో ఆయుధ శకటంగా గట్టి పేరే ఉన్నా, ఇది మరీ నవీనమైనదేమీ కాదు, సాంకేతికంగా ఉన్నతమైనదీ కాదు. ఇది అమెరికా, కెనడా స్పెయిన్, యూరోప్‌లో ఉండే అనేక ఆయుధ శకటాల కలయిక. వాటి కంటే కొంచెం మెరుగు. ఎనిమిది చక్రాలు ఉండి, ఇద్దరు ఆపరేటర్లతో సహా తొమ్మిది మంది సైనికులకు ఇందులో చోటు ఉంటుంది. 2001లో అమెరికన్ సైన్యంలో దీన్ని ప్రవేశ పెట్టారు. కానీ 2014లో దీని ఉత్పత్తిని ఆపి వేశారు. 4500 దాకా ఉన్న ఈ స్ట్రైకర్లను అమెరికన్ మిలిటరీ ఇరాక్, ఆఫ్గనిస్తాన్, సిరియా, ఉక్రెయిన్లలో వాడింది. సాఫీగా ఉండే పట్టణ ప్రాంతాలలో జరిగే యుద్ధాలకు ఇవి సరిపోతాయని, దుర్గమ ప్రాంతాలను తట్టుకోలేవని అంటారు. ఉక్రెయిన్ లో ఇవి భారీనష్టాలను, విమర్శలను చవిచూశాయి. ఇది 25 టన్నుల బరువుండే చక్రాల వాహనం. అయితే రష్యన్ వాహనం లాగా ఎగుడు దిగుళ్లను తట్టుకోలేదు. ఇది నేల మీద, నీటి మీద నడవగలిగే ఉభయచరం కాదు. లడాక్, సిక్కిం లాంటి ఎత్తైన ప్రదేశాల్లో ఉండే పలుచటి వాతావరణాన్ని, తట్టుకోవాలంటే వీటి ఇంజన్లలో మార్పు చేయాల్సి ఉంటుంది. అధిక అశ్విక శక్తి ఉండే అడ్వాన్స్ యంత్రాలు అవసరమవుతాయి. సాధారణంగా ఉండే 350 అశ్విక శక్తి ఇంజను కాకుండా, 750 అశ్విక శక్తి ఉండే ఇంజన్‌కు మార్చాల్సి ఉంటుంది. అమెరికన్ ఇండియా సంయుక్త మిలటరీ విన్యాసాలు కొద్ది కాలం ముందు జరిగినప్పుడు, చినోక్ హెలికాప్టర్ల సహాయంతో, స్ట్రైకర్లను రవాణా చేశారు. అయితే ఇటువంటి విన్యాసాలకు అమెరికన్ సైన్యంలో మాత్రం అనుమతి లేదనే విషయం గమనించాలి. ఇటువంటి చాలా అంశాలను పరిగణన లోకి తీసుకోకుండా వివిధ రకాల 530 స్ట్రైకర్లను మన దేశం కొనుగోలు చేస్తున్నది. తొలి విడతలో 40 దాకా స్ట్రైకర్లను వెనువెంటనే తెచ్చుకుంటున్నారు. ఇక్కడి విభిన్న పరిస్థితులకు తట్టుకునేట్టుగా, అంతర్గత మార్పులు చేర్పులతో, మిగిలిన స్ట్రైకర్లను ఇక్కడే ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది. దీనికి ఎంత ఖర్చవుతుంది? ఈ ఉత్పత్తిలో దేశీయంగా ఎక్కువ భాగస్వామ్యం ఎవరిది వుంటుంది? అనేది ఇంకా తెలియదు.

స్వావలంబనకు ముప్పు

మన దేశంలోనే, ఆయుధ శకటాల సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేసుకొని ఉత్పత్తి చేసే ప్రక్రియ. అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ కూడా, ముందుకు పోతున్నది.

# బిజినెస్ వాయిస్

## ఆగస్ట్ 1న సిగాల్ ఇండియా ఐపీఓగా రానుంది..




ఇన్ఫ్రాస్ట్రక్చర్ కన్స్ట్రక్షన్ కంపెనీ సిగాల్ ఇండియా ఆగస్టు 1న ఐపీఓగా రానుంది. షేరు ప్రైస్ బ్యాండ్ ధరను జులై 29 న ప్రకటించనున్నారు. ఐపీఓ అనేది కంపెనీ చేత 684.3 కోట్ల రూపాయల విలువైన ఈక్విటీ షేర్లను ప్రమోటర్లతో సహా వాటాదారులచే 1,41,74,840 ఈక్విటీ షేర్లు ఆఫర్-ఫర్ సేల్ కింద విక్రయించనున్నారు. ప్రమోటర్లు రామ్నీక్ సెహగల్, రామ్నీక్ సెహగల్, కుమారులు హుఫ్, అవ్నీట్ లూథ్రా, మొహిందర్ పాల్ సింగ్ సెహగల్, పర్మిత్ సెహగల్, సిమ్రాన్ సెహగల్ ఈ OFS లో షేర్లను అమ్మనున్నారు. సెహగల్ కుటుంబ-ప్రోత్సాహక సంస్థ తన ఉద్యోగుల కోసం రూ .2 కోట్ల విలువైన షేర్లను రిజర్వు చేసింది. వారు తుది ఇష్యూ ధరకు తగ్గింపుతో వాటాలను పొందవచ్చు. పబ్లిక్ ఇష్యూ ఆగస్టు 5న ముగుస్తుంది. ఐపీఓ ప్రారంభానికి ఒక రోజు ముందు జూలై 31 న యాంకర్ బుక్ ఒక రోజు తెరవనున్నారు. నికర సమస్యలో సగం (ఉద్యోగుల భాగాన్ని మినహాయించి) అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులకు రిటైల్ పెట్టుబడిదారులకు 35 శాతం, సంస్థేతర పెట్టుబడిదారులకు (అధిక నికర-విలువైన వ్యక్తులు) మిగిలిన 15 శాతం షేర్లకు కేటాయించారు. సిగాల్ కుటుంబం ఢిల్లీకి చెందిన సంస్థలో 99.99 శాతం వాటాను కలిగి ఉంది. కాన్వాల్దీప్ సింగ్ లూథ్రా 16,000 షేర్లు లేదా చెల్లింపు ఈక్విటీలో 0.01 శాతం ఉన్న ఏకైక ప్రజా వాటాదారుగా ఉన్నారు. గత రెండు దశాబ్దాలలో ఒక చిన్న నిర్మాణ సంస్థ నుంచి ఇపీసీ ప్లేయర్‌గా మారిన సిగాల్ ఇండియా, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) నుండి 80.3 శాతం ప్రాజెక్టుతో సహా 9,470.8 కోట్ల రూపాయల ఆర్డర్ పుస్తకాన్ని కలిగి ఉంది.

# కౌరవుల ఆలయాల గురించి విన్నారా?

## ప్రసాదంగా కల్లు, పొగాకు..!



పంచమహా వేదంగా పిలిచే మహాభారతం గురించి కథకథలుగా చదువుకున్నాం. అదీగాక వింటే భారతం వినాలి తింటే గారెలు తినాలి అన్న నానుడి కూడా ఉంది. ఎందుకంటే భారతం వింటూంటే రసవత్తరంగా ఉంటుంది. కథలో ఏం జరిగింతుందో.. అని చివరి వరకు ఉత్కంఠ రేకెత్తిస్తుంది. పలు ట్విస్ట్‌లు, భావోద్వేగాలు, సంఘర్షణలు,కుటుంబ విలువలతో మిళితమైన గొప్ప పురాణ గ్రంథం. అయితే ఈ పురాణ కథలోని కృష్ణుడికి, పాండవులకు దేవాలయాలు ఉన్నాయి. కానీ కౌరవులకు కూడా దేవాలున్నాయన్న విషయం తెలుసా..!. మొత్తం నూరుగురి కౌరవులకు దేవాలయాలు ఉన్నాయట. ఈ మూర్తులకు పెట్టే ప్రసాదంలో కూడా చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. అవేంటంటే.. కేరళలోని కొల్లాంలో కౌరవుల యువరాజు దుర్యోధనుడి ఆలయం ఉందంట. ఏటా లక్షలాదిమంది ఈ ఆలయాన్ని దర్శించి పూజలు చేస్తుంటారట. అక్కడ ప్రజలు దుర్యోధనుడుని శక్తిమంతమైన దేవత అని, తమ కోరికలను తప్పక నెరవేరుస్తుందని నమ్మకంగా చెబుతున్నారు.

ఇక్కడ కేవలం దుర్యోధనుడి ఆల యమే కాదు అక్కడ చుట్టుపక్కల ప్రాంతాల్లో వందమంది కౌరవులకు, కర్ణుడుకి ఆలయాలు ఉన్నాయట. కేరళలోని కురవ వంశ ప్రజలు కౌరవులను తమ పూర్వీకులుగా భావించి పూజిస్తారట. ఈ కౌరవుల ఆలయాలన్ని కొండల మీదే ఉండటం విశేషం.

శుక్రవారమే విడిచిపెట్టడంతో.. శుక్రవారంలో మరీ ప్రత్యేక పూజలు చేస్తుంటారట. ఎందుకంటే వనవాసం చేసిన పాండవులును వెంబడిస్తూ అలసిపోయి దాహంతో ఉన్న దుర్యోధనుడు తన వందమంది సోదరులతో కలిసి మలనాడ ప్రాంతానికి చేరుకున్నాడని పురాణాలు చెబుతున్నాయి. అప్పుడు ఒక వృద్ధ మహిళ దుర్యోధనుడికి కల్లు (పామ్ వైన్) ఇచ్చి అతడి దాహాన్ని తీర్చిందట. పైగా అక్కడి గ్రామస్తుల ఆతిథ్యానికి ముగ్ధుడయ్యాడు" పైగా దురోధనుడు శుక్రవారమే ఈ ప్రాంతాన్ని విడిచిపెట్టాడట. అక్కడి ప్రజలకు మళ్లీ శుక్రవారం ఇక్కడకు వస్తానని హామీ కూడా ఇచ్చాడట. ఒకవేళ రాని పక్షంలో గ్రామస్థులు తాను చనిపోయాడని భావించి అంత్యక్రియలు చేయాలి అని దుర్యోధనుడు చెప్పాడని అక్కడి ప్రజలు చెబుతున్నారు. అయితే దుర్యోధనుడు తిరిగిరాలేదు. కానీ గ్రామస్థులు అతని ఆత్మ అక్కడికి తిరిగి వచ్చి పరబ్రహ్మాను ఆరాధించిందని నమ్ముతారట. అందుకే అక్కడి ప్రజలు ఆయన పేరు మీద ఆలయాన్నికట్టి మరీ పూజలు నిర్వహిస్తున్నారు. అంతేగాదు ఈ ఆలయం పేరు మీదుగా చాలా భూములు కూడా ఉన్నాయట. ఒక్క దుర్యోధనునికే కాదు శకుని, దుస్సల, కర్ణునికి కూడా దేవాలయాలు ఉన్నాయట. పవిత్రేశ్వరంలో మలనాడ మహాదేవ శకుని ఆలయం ఉంది. ఈ ఆలయం దుర్యోధన ఆలయానికి 14 కి.మీ దూరం. ఈ పవి త్రేశ్వరంలోననే శకుని, ఇతర కౌరవులు కురుక్షేత్ర యుద్ధానికి సంబంధించిన తమ ఆయుధాగారాన్ని సిద్ధం చేసుకున్నారని స్థానికులు చెబుతున్నారు.

# చిన్ని గుండెల కోసం..

'పాలక్ ముచ్చల్'.. ఈ పేరు తెలియని సంగీత అభిమానులు ఉండరు. ఇండోర్‌కి చెందిన ఈ యువగాయని గురించి ఇంకాస్త వివరంగా తెలియాలంటే 'ఎం ఎస్ ధోనీ' చిత్రంలో ఆమె పాడిన 'కౌన్ తుఝే..' పాట గుర్తు తెచ్చుకుంటే సరి. ప్రముఖ గాయనిగా ఎన్నో హిట్ చిత్రాల్లో పాటలు పాడిన పాలక్, చిత్ర రంగంలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ఎందరో అభిమానులను సొంతం చేసుకున్నారు. అయితే ఆమె గురించి అభిమానులకు తెలియని విషయం ఇంకొకటుంది. ఆ మధురమైన గాత్రం వెనుక అంతకంటే మధురమైన మనస్సు ఉంది.

సాధారణంగా గాయనీగాయకులు అభిరుచి కోసమో, డబ్బు సంపాదన కోసమో పాటలు పాడుతుంటారు. కానీ పాలక్ అలా కాదు. తన పాటల వెనుక ఓ బృహత్తర సంకల్పం ఉంది. పాటలు పాడి వచ్చిన డబ్బులను తన స్వలాభం కోసం కాక, గుండె జబ్బుతో బాధపడే వేలాది మంది పసిపిల్లల శస్త్రచికిత్సలకు ఖర్చు పెడుతున్నారు.

అలా ఇప్పటి వరకు 3 వేల పైచిలుకు చిన్నారులకు వైద్యం చేయించారు. ఇటీవల ఓ 8 ఏళ్ల బాలుడికి శస్త్రచికిత్స చేయించిన వీడియోని సోషల్ మీడియాలో విడుదల చేస్తూ ఈ విషయాన్ని బహిర్గతం చేశారు. ఇప్పటివరకు పాలక్ పాటలకు ముగ్ధులైపోయిన ఆమె అభిమానులు ఇప్పుడు తన మంచి మనసు గురించి తెలుసుకుని రెట్టింపు ప్రేమతో ఆమెని ఆరాధిస్తున్నారు. ఇండోర్‌లో మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన పాలక్‌కి చిన్నప్పటి నుండి సంగీతం



అంటే ఆసక్తి. కూతురు ఇష్టాన్ని కాదనకుండా ఆమె తల్లిదండ్రులు తనని సంగీత క్లాసులకు పంపించారు. అలా కళ్యాణ్‌జీ-ఆనంద్‌జీ లిటిల్ స్టార్ బృందంలో చేరేనాటికి పాలక్ వయస్సు నాలుగేళ్లు. ఏడేళ్లు వచ్చేసరికే పాలక్ తన సేవాప్రస్థానాన్ని మొదలుపెట్టింది.

1999లో కార్గిల్ అమర వీరుల కుటుంబాలకు సాయంగా ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో భాగంగా దుకాణాల ముందు పాటలు పాడుతూ విరాళాలు సేకరించింది. అప్పట్లో తన గురించి భారత్ మీడియాలో ప్రముఖంగా ప్రచురించారు కూడా. 2000 సంవత్సరం వచ్చేసరికి, 'దిల్ సే దిల్ తక్', 'సేవ్ లిటిల్ హార్ట్స్' పేరుతో విదేశాల్లో సంగీత కన్సర్ట్‌లు ఇవ్వడం ప్రారంభించింది. ఇంగ్లీషు భాషలో ఆమె ఇచ్చే కన్సర్ట్‌లకు లక్షల్లో అభిమానులు ఉన్నారు. ఆ కార్యక్రమంలో పోగైన నిధులను నిరుపేద కుటుంబాల్లో గుండె సమస్యలతో బాధపడుతున్న పిల్లల కోసం వినియోగించడం ప్రారంభించింది. 10 ఏళ్ల పాటు నిర్విరామంగా కన్సర్ట్‌లు చేసిన పాలక్, ఆ తరువాత కూడా తన సేవా ప్రస్థానాన్ని కొనసాగించారు. 2011 వచ్చేసరికి బాలీవుడ్‌లో ప్రముఖ గాయనిగా ఎదిగారు. ఎక్కడ ఉన్నా, ఏం చేస్తున్నా తన సేవా ప్రస్థానాన్ని మాత్రం ఆపలేదు. 'ఏడేళ్లప్పుడు ఈ సేవా ప్రస్థానాన్ని ప్రారంభించినప్పుడు ఈ బృహత్తర కార్యక్రమానికి నా జీవితాన్ని వెచ్చిస్తానని ఎప్పుడూ అనుకోలేదు. ఇప్పుడు ఇది నా జీవితంలో ఓ భాగం.సినిమాల్లో అవకాశాలు రానప్పుడు మూడు గంటలపాటు కన్సర్ట్ చేసి ఒక పిల్లవాడికైనా చికిత్స చేయించాలని లక్ష్యం పెట్టుకుంటాను. నా పాటలు విశేష ప్రజాదరణ పొందుతున్న సమయంలో ఒక్క కన్సర్ట్‌తోనే 13 నుండి 14 సర్జరీలు చేయించేదాన్ని. పిల్లల చికిత్స కోసమే నేను కన్సర్ట్ చేస్తాను. చిత్రాల్లో పాటలు పాడితే ఇచ్చే సొమ్ము కూడా పిల్లల వైద్యం కోసమే ఖర్చు పెడతాను. ప్రస్తుతం నా దగ్గర ఆపరేషన్లు జరగాల్సిన 413 మంది పిల్లల జాబితా ఉంది.వీళ్ల బాధ్యతే కాదు, ఇంకా మరెంతో మంది పిల్లలు డబ్బుల్లేక, వైద్యం అందక దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. అందుకే ఈ పనిని నేను నిరంతరం కొనసాగించాలని లక్ష్యం పెట్టుకున్నాను' అని చెబుతున్న పాలక్, ఎంతోమంది వర్ధమాన కళాకారులకు గొప్ప స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

# విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ





ఆదివారం/ జూలై/28/2024




www.viswamvoice.com

# నగదుతో పరారైన ఏటీఎం ఔట్సోర్సింగ్ ఉద్యోగి పట్టివేత



- ఘటన జరిగిన గంటల్లోనే నిందితుడిని పట్టేసిన పోలీసులు
- కేసులో చురుగ్గా వ్యవహరించిన పోలీసులకు రివార్డులు, ప్రశంసా పత్రాలు
- మీడియాకు వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:
ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా బ్యాంక్ లో పనిచేస్తూ నగదు దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని గంటలో జిల్లా పోలీసులు అరెస్ట్ చేసినట్లు తూర్పుగోదావరిజిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు.సంచలనం సృష్టించిన ఈ కేసుపై జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ స్వీయ పర్యవేక్షణలో ఐదు టీములను ఏర్పాటుచేసి, ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ముద్దాయిని గంటల వ్యవధిలోనే గాలించి, పట్టు కున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముద్దాయి 2018వ సంవత్సరం నుండి స్థానిక దానవాయి పేటలో వున్న హెచ్ డి ఎఫ్ సి బ్యాంకులో ఏటిఎం లో నగదు ఫిల్ చేసే హిట్యాచి క్యాష్ మేనేజ్మెంట్ సర్వీసెస్ లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి, సూపర్వైజర్ అశోక్ కుమార్ గన్ మెన్ లు సూపర్వైజర్ లేని సమయంలో 2 కోట్ల 50 లక్షల 20 వేల రూపాయిలతో పరారయ్యాడు. హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ఈ విషయమై ఇచ్చిన పిర్యాదు మేరకు 1వ పట్టణ పోలీస్ వారు క్రైమ్ నంబర్. 180/2024 యు/ఎస్.318(4), 316(2), 316(5) బీ.ఎన్.ఎస్ ప్రకారం కేసు నమోదు చెసారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ జిల్లా మొత్తం పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి వెహికల్ చెకింగ్ లు పెట్టి, 5 స్పెషల్ టీం లను ఏర్పాటు చేశారు. సందర్ద ఆపరేటింగ్ ప్రొసీజర్ అనుసరించి నిందితుడిని చాలా త్వరగా ట్రాక్ చేసి, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడిని పట్టు కున్నామని చెప్పారు. శనివారం ఉదయం 3 గంటలకు సెంట్రల్ జోన్ డీఎస్పీ కే విజయపాల్ కి ముందుగా రాబడిన సమాచారం మేరకు మద్యవర్తుల సమక్షంలో డీఎస్పీ వారి సిబ్బందితో రాజానగరం మండలం చక్రద్వారబందం గ్రామం వద్ద వెహకిల్ చెకింగ్ చేస్తుండగా
ఏపి 40 ఎటి 5120 అను నంబరు గల షిఫ్ట్ డిజైర్ కార్ లో ఒక వ్యక్తి పోలీస్ వారిని చూసి ఆపకుండా స్పీడుగా వెళ్లిపోతుండగా పోలీస్ వారు అతనిని మద్యవర్తుల సమక్షంలో ఆపి చెక్ చేయగా అతని దగ్గర రూ.1,00,000/- నగదు దొరికిందని తెలిపారు. అంతట అతనిని మద్యవర్తుల సమక్షంలో విచారించగా, ముద్దాయి తనంతట తానుగా 26-07-2024 వ తేదీన హెచ్ ది ఎఫ్ సీ బ్యాంక్ లో ఎ టీ ఏం మెషిన్స్ లో పెట్టవలసిన డబ్బు రూ.2,20,50,000/- లు తీసుకుని పారిపోయి ముందస్తు పథకం ప్రకారం చక్రద్వారబందం గ్రామంలో అద్దెకు తీసుకున్న రాఖీ ఎవెన్యూ అపార్ట్మెంట్లో గంగా బ్లాక్ లో గల ఇంట్లో పెట్టి అందులో రూ.1,00,000/- డబ్బు తీసుకుని ఎటైనా వెళ్ళిపోయి కొంత కాలం పోయిన తరువాత వచ్చి తీసుకుందామని తను అద్దెకు తీసుకున్న ఏపి 40 ఎటి 5120 షిఫ్ట్ డిజైర్ కార్ లో పారిపోతుండగా పట్టుకున్నారు. సెంట్రల్ జోన్ డీఎస్పీ,3వ పట్టణ పోలీసు,సీ ఐ సి సి ఎస్ -1 వారి సిబ్బందితో ముద్దాయిని తీసుకుని అతను చూపించిన అపార్ట్మెంట్ లో అతను అద్దెకు తీసుకున్న రాఖీ ఎవెన్యూ అపార్ట్మెంట్ లో వున్న గంగా బ్లాక్ లోని ఫ్లాట్ నంబర్ 104 మిగిలిన రూ. 2,19,50,000/- లను రికవరీ చేసినట్లు తెలిపారు. పోయిన మొత్తం రూ. 2,20,50,000/- ,
ఆలమూరులో మరో 9 లక్షలు,
ముద్దాయి వద్ద నుండి రికవరీ చేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లా కపిలేశ్వరం చెందినవాడు అశోక్ నిందితుడిని, మండపేట దగ్గర పట్టుకున్నామని తెలిపారు.
రాజమండ్రిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి క్యాష్ సరఫరా చేసే సంస్థలు ఎలా నడుచుకోవాలో దిశా, నిర్దేశం చేస్తామని చెప్పారు. ఈ కేసులో ముద్దాయి చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి ఈ తరహా నేరం చేశాడని వివరించారు. ప్రజలు, మీడియా మిత్రులు కూడా తమ సహాయ సహకారాలు పోలీసువారికి అందివ్వాలని, జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల గురించి ఏ విధమైన సమాచారం ఉన్న అటువంటి వాటి పై కఠిన చర్యలు తీసుకుంటామని, వాటిని అణిచివేస్తామని తెలిపారు. ముద్దాయి నీ కోర్టుకు హాజరుపరిచి కోర్టు ఆదేశాలు మేరకు రిమాండ్ తరలిస్తామని,నగదు సీజ్ చేసి కోర్టులో ప్రవేశ పెడతామని తెలపారు. .రాజమండ్రి లో 20 నుండి 30 మంది తో నైట్ బీట్ చేద్దామన్న ఆలోచన ఉందన్నారు.,మహిళల మీద వేధింపులు, పాఠశాలలో విద్యార్థులపై దాడులు అరికట్టడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని ఎస్పీ తెలిపారు.
5 టీమ్స్ తో నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసాము,పై కేసు ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి,రివార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ పత్రికా సమావేశంలో అడిషనల్ ఎస్పి (ఎడ్మిన్) ఎస్.ఆర్ రాజశేఖర్ రాజు, డి.ఎస్.పి (సెంట్రల్) విజయ్ పాల్,ఇన్స్పెక్టర్( ఎస్ బి) సూరి అప్పారావు,ఇన్స్పెక్టర్( త్రీ టౌన్) వీరయ్య గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్(ఐటీ కోర్)ఎం. అయ్యప్పరెడ్డి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



# వరద ముంపు బాధితులను ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటాం

## మంత్రి వాసంశెట్టి సుభాష్

కే గంగవరం ( విశ్వం వాయిస్ న్యూస్ ప్రతినిధి )
కె గంగవరం, జూలై 27: వరద ముంపు బాధితులు, వరద మూలంగా చేపల వేటను కోల్పోయిన మత్స్యకారులు ఎటువంటి భయాందోళనలకు లోను కాకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ భరోసానిచ్చారు. శనివారం కోటిపల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి వర్యులు రాష్ట్ర ప్రభుత్వం ముంపు బాధితుల సహాయార్థం ప్రకటించిన నిత్యావసర వస్తువులైన 25 కేజీలు ఉచిత బియ్యాన్ని ముంపు బాధి తులకు వరదల మూలంగా చేపల వేట కోల్పోయినమత్స్య కారులకు



పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. తదుపరి కోట కోటిపల్లి సుందరపల్లి కూళ్ల ఏటిగట్టు పటిష్టతను అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానిక అధికారులు చేపట్టిన వరద సహాయక కార్యక్రమాల నిర్వహణ తీరును ముంపు బాధితులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ గతంలో సుందరపల్లి కూళ్ల ఏటిగట్టు బలహీనతలపై ఏ విధమైన చర్యలు తీసుకోలేదని రోజురోజుకు బలహీన పడుతున్న ఏటిగట్లు పటిష్టతకు ప్రభుత్వం తొలుతగా తాత్కాలిక పటిష్టతకు చర్యలు చేపట్టిందని తెలిపారు ప్రస్తుతం ఏటిగట్లు గ%శీ%డ్లు పడకుండా తాత్కాలిక ప్రాతిపదికన గట్లు పటిష్టతకు రూ.55 లక్షల అంచనా వ్యయంతో ఇసుక బస్తాలు తదితర మెటీరియల్ తో పటిష్టతకు వంటి చర్యలు చేపట్టామన్నారు.. కోటిపల్లి గ్రామంలో కొంతమంది మత్స్యకారులు వరదలు మూలంగా చేపల వేటకు ఆటంకం కలిగిందని వారికి కూడా ప్రభుత్వం ప్రకటించిన నిత్యవసర వస్తువులను అందించి ఆదుకోవడం జరుగుతో%శీ%దన్నారు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఏటిగటుకు 13 చోట్ల గండ్లు పడే ప్రాంతాలను గుర్తించడం జరిగిందని వర్షాలు వరదలు తగ్గిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఏటిగట్ల పటిష్టతకు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన రూ 140 కోట్లతో శాశ్వత ప్రాతిపదికన ఏటిగట్టును పటిష్ట పరచడం జరుగుతుందని మంత్రివర్యులు స్పష్టం చేశారు.. కోటిపల్లి పరిసర ప్రాంతాలలో 790 మంది మత్స్య కార కుటుంబాలకు వరద సహాయక లబ్ధిని సమకూ ర్చడం జరుగుతుందన్నారు.



అధికార యంత్రాంగం వరదల పట్ల ఎంతో అప్రమత్తతో వ్యవహరిస్తూ ఎక్కడ ఆస్తి ప్రాణ నష్టాలకు తావు లేకుండా పటిష్టమైన చర్యలు గైకొన్నారని తెలిపారు. వరద ముంపును ముందే గుర్తించి లంక గ్రామాలలో పశువులను రైతుల సహకారంతో సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్ సుధా సాగర్, రెవెన్యూ సిబ్బంది మండల ప్రత్యేక అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు గ్రామాల్లో పటిష్టమైన బందోబస్తు...

## జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు...



మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:-వరద ముంపు గ్రామాల్లో పటిష్ట మైన బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రజలకు సహాయ సహకారాలు అదిం చాలని డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి కృష్ణారావు పోలీ సులకు సూచించారు.మండపేట నియోజకవర్గంలో ఇప్పాన పాడు , రాయవరం, అంగర పోలీస్ స్టేషన్లను శనివారం ఆయన సందర్శిం చారు. సిబ్బంది పని తీరు,స్టేషన్ పరిధిలోని స్థితిగతుల గురించి ఎస్ ఐ లను అడిగి తెలుసుకున్నారు.రికార్డులు పరిశీలించారు. రామచంద్రపురం డిఎస్పీ బి.రామ కృష్ణ, రూరల్ సీఐ శ్రీధర్, ఎస్ ఐ లతో శాంతి భద్రతల పరిరక్షణ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వరద ముంపు గ్రామాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రజలకు సహాయ సహకారాలు అదించాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరోధిలో క్రైం రేటు అడిగి తెలుకున్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలను తీర్చాలని, ప్రజాఫిర్యాదుల్లో జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తూ, బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు.

# బాధితులకు బత్తుల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ.

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పక్షంగా దెబ్బతిన్న గృహ బాధితులకు ప్రభుత్వం అందించిన నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి తెలిపారు. శనివారం శ్రీరంగపట్నం గ్రామంలో ఎన్డీఏ నాయకుల ఆధ్వర్యంలో బత్తుల వెంకటలక్ష్మి చేతుల మీదుగా బాధితులకు తక్షణ సహాయం కింద నిత్యవసర సరుకులు పంపిణీ చేసామన్నారు. ప్రభుత్వం బాధ్యతలను అన్ని విధాల ఆదుకుంటుందని, ఎవరు ఆందోళన చదవాల్సిన పని లేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దాల పెద్దమ్మజీ రమణ, తాసిల్దార్ రాజ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ బదిరెడ్డి రాజా, బుద్ధ బాపూజీ, పలువురు ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తూరంగి ని కాకినాడ కార్పొరేషన్ లో విలీనం చెయ్యండి

కాకినాడ రూరల్ :విశ్వం వాయిస్ న్యూస్ కాకినాడ రూరల్ నియోజకవర్గం తూరంగిని కాకినాడ కార్పొరేషన్లో విలీనం చేయాలని, తూరంగి మంచినీటి సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ కృష్ణ తేజ ఐఏఎస్ కి పిఠాపురంలో వినతిపత్రం సమర్పి%శీ%చిన చింతపల్లి అజయ్ కుమార్, జోగాప్పారావు, నరహరిశెట్టి సూరిబాబు, నందికొళ్ళ రమేష్. దీనికి రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ కృష్ణ తేజ ఐఏఎస్ ఈ సమస్యలను సానుకూలంగా విని , వీటి పరిష్కారానికై అన్నిచర్యలు చేపడతామని ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చారు



# వరద ముంపు గ్రామాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

రాజోలు / సఖినేటిపల్లి ( మిస్టర్ వాయిస్ న్యూస్ ప్రతినిధి )

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వరద ప్రభావిత ఆవాసాలలో వరద సహాయక చర్యల్లో భాగంగా ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీలు బియ్యం ఒక లీటర్ పామాయిల్ ఒక కేజీ కందిపప్పు ఒక కేజీ ఉల్లిపాయలు ఒక కేజీ బంగాళాదుంపలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ సఖినేటిపల్లి మండలంలోని టేకు శెట్టిపాలెం ఓఎన్జిసి కాలనీ లాక్ పేట ముంపు ప్రభావిత ప్రాంతాలలో మోటార్ బోటు పై ప్రయాణించి ముంపు బాధితులతో వరద ప్రభావిత సహాయక కార్యక్ర మాల నిర్వహణ తీరు పట్ల ఆరా తీశారు. ముంపు బాధితులు స్థానిక అధికారులు అన్ని సహాయక కార్యక్రమాలైన త్రాగునీరు ఆహారం ప్యాకెట్లు పంపిణీ పూర్తిస్థాయిలో చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ వారికి తెలిపారు. అనంతరం రాజోలు మండల పరిధిలోని నున్నవారి బాడవ ,పల్లిపాలెం ప్రాంతాలలో ముంపు ప్రభావిత ప్రాంతా లలో పర్యటించి ముంపు బాధితులకు అందుతున్న సహాయక చర్యలు గూర్చి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ముంపు బాధి తుల సహాయ కార్యక్రమాలకు సంబం ధించి ఒక జీవోను విడుదల చేసిందని ఆ ప్రకారం ముంపు ప్రభావిత ఆవాసాలలో రాకపోకలు నిలిచిపోయి ఇబ్బందులు పడు తున్న ముంపు బాధితులకు 25 కేజీలు బియ్యం ఒక లీటర్ పామాయిల్, కేజీ కందిపప్పు, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళా దుంపలు ఉచితంగాసరఫరా చేయాలని ఆదేశించిందన్నారు ఆ ప్రకారం ముంపు ప్రభావిత ప్రాంతాలలో ఉన్న చౌక ధరల దుకాణాలు ద్వారా 25 కేజీల బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టి శనివారం సాయంత్రానికి (ఈనెల 27) ప్రత్యేక అధికారుల సారధ్యంలో క్షేత్రస్థాయి అధికారులు ఈ ప్రక్రియను పూర్తి చేస్తారని ఆయన స్పష్టం చేశారు.. ఆదివారం(ఈనెల 28) సాయంత్రానికి లీటర్ పామాయిల్ కేజీ కందిపప్పు కేజీ ఉల్లిపాయలు కేజీ బంగాళా దుంపలు ఉచిత పంపిణీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుంద





న్నారు. జిల్లావ్యాప్తంగా ముంపు బారిన పడి రాకపోకలు నిలిచి పోయిన పంపు బాధిత కుటుంబాల వారు 15 వేల వరకు ఉన్నారని వీరందరికీ కు బియ్యం తదితర నిత్యవసరాలను ఉచితం గా అందించడం జరుగుతుం దన్నా రు. అదేవిధంగా వరద ప్రభావిత ఆవాసాలలో వరద నీరు ఇళ్లలోకి చేరిన యెడల ఆయా కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి%శీ%దన్నారు. కోనసీ మ జిల్లా వ్యాప్తంగా 2022 గోదావరి వరద ప్రభావాన్ని అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ముంపు బారినపడే 75 ఆవా సాలలో సహాయక చర్యలు సన్నద్ధతపై అన్నిచర్యలు చేపట్టామని ముంపు బాధితులు ఎవరు ఆందోళన పడాల్సిన పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నుండి దిగువకు సుమారు 12 లక్షల క్యూసెక్కులు వరద నీటిని విడుదల చేయడం జరుగు తుందని తెలిపారు

గోదావరి నది పరివాహక ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలు మూలంగా భద్రాచలం ఎగువ భాగంలో వరద ప్రభావం నిలకడగా ఉండి చాలా నెమ్మదిగా పెరుగుతోందని మరో మూడు రోజులు ఇదే పరిస్థితి కొనసాగే అవకా శాలు ఉన్నాయన్నారు. సఖినే టిపల్లి మండలం అప్పన రాముని లంక వద్ద ముంపు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను పడవల రాకపోకల దృష్ట్యా ప్రమాదాల నివారణ కొరకు నిలుపుదల చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. పడవల రాకపోకలు నిలుపుదల చేసి ముఖ్యమైన వేళల్లో విద్యుత్ సరఫ రాను ట్రాన్స్కో అధికారులు యధావిధిగా పునరు ద్ధరిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటన కార్యక్రమాలలో తాసిల్దార్లు గోపాలకృష్ణ, పెద్దిరాజు మండల స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 29 న ప్రత్తిపాడులో నియోజకవర్గం గ్రీవెన్స్



శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం స్థాయి ప్రజా సమస్యల పరిష్కార (గ్రీవెన్స్) వేదికను నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడులో ఈ 29 న నిర్వహిస్తున్నట్లు శంఖవరం మండలం ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారి ఎం.విజయ్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రత్తిపాడు లయన్స్ క్లబ్బులో సోమవారం ఉదయం గం. 9:30 గంటలకు నిర్వహించే ఈ ప్రత్యేక ప్రజా పరిష్కార వేదికకు జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులతో పాటు శంఖవరం, రౌతులపూడి, ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాల నుంచి సుమారు 24 శాఖలకు చెందిన మండల స్థాయి అధికార్లు, అందరు పంచాయతీ, సచివాలయ స్థాయి అధికార్లూ విధిగా హాజరు అవుతారు అన్నారు. ప్రజా సమస్యలకు ప్రభుత్వంలోని ఏ శాఖ ద్వారా నైనా సరే పరిష్కారం కోరుకునే ప్రజలు తమ అర్జీలు, సమస్యల తాలూకు ఆధారాలతో సహా ఈ నియోజకవర్గ స్థాయి ప్రజావేదిక (గ్రీవెన్స్)కు ఉదయం 9.30 గంటలకు హాజరు కావాల్సిందిగా శంఖవరం మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారి ఎం.విజయ్ కుమార్ ఆ ప్రకటన ద్వారా ఆహ్వానించారు.

# అబ్దుల్ కలాం వర్ధంతి కి ఘన నివాళి..



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాంతమిళనాడు లోని రామేశ్వరంలో పుట్టి పెరిగారు. తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించారు. చెన్నై లోని మద్రాస్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టాపొందారు.భారత రాష్ట్రపతి పదవికి ముందు, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డి. అర్. డి. ఒ) మరియు ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) తో ఒక ఏరోస్పేస్ ఇంజనీర్ పనిచేశారు. భారతదేశం యొక్క మిస్సైల్ మాన్ పిలవబడే కలాం ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి మరియు వాహన ప్రయోగ టెక్నాలజీ అభివృద్ధికి కృషిచేశారు. 1998లో భారతదేశ పోఖ్రాన్-%××% అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక మరియు రాజకీయ పాత్ర పోషించారు. 2002 అధ్యక్షఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ద్వారా అభ్యర్థిగా ప్రతిపాదించబడగా, ప్రతిపక్ష కాంగ్రేస్ మద్దతు తెలిపింది. ఎన్నికలలో వామపక్షాలు బలపరిచిన లక్ష్మీ సెహగల్ పై గెలిచారు. కలాం తన పుస్తకం ఇండియా 2020 లో 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలు సూచించారు. భారతదేశం యొక్క అత్యున్నత పౌర పురస్కారమైన భారత రత్న సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నారు. అలాంటి గొప్ప మహనీయులు మన భారతీయులు గా జన్మించడం ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. శనివారం కలామ్ గారి వర్ధంతి సందర్భంగా మనమంతా ఆయన కు ఘన నివాళులు అర్పిందాముజోహార్ అబ్దుల్ కలామ్ మీ అజాద్ నాగ సుధా కొండ

# ఛిక్కం కుటుంబాన్ని పరామర్శించిన మెట్ల సత్య..

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం పట్టణం, మహిపాలవీధి వాస్తవ్యులు, పట్టణ టీడీపీ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్ మేనమామ కీ.శే. చిక్కం సుబ్బారావు (నల్లాబ్బాయి) భార్య సరస్వతి ఇటీవల మరణించినారు... వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు తనయుడు మెట్ల సత్య గారు మరియు జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామి నాయుడు పరామర్శించినారు...ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, అధికార బాబ్జి, శిరంగు కృష్ణ కుమార్, నూకల నాయుడు, తిక్కిరెడ్డి సురేష్ కుమార్, కల్వకొలను సూర్యనారాయణ పాల్గొన్నారు...



# కలాం ఆశయాలు ఈనాటి యువతరానికి స్ఫూర్తిదాయకం

రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :అబ్దుల్ కలాం వర్ధంతి అబ్దుల్ కలామ్ వర్ధంతి సందర్భంగా శనివారం హుకుంపేట శ్రీ సరస్వతి ఎడ్యుకేషనల్ అకాడమీ పాఠశాలలో ఛైర్ పర్సన్ పడుమర్తి ముకుంద ప్రియా చౌదరి ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థుల కు ఆయన మహనీయతను తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమం లో చైర్మన్ వాసురెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసాద్, ఏవో మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## కాలి నడకన గోవింద గిరికి భక్తుల పయనం



రంపచోడవరం ( విశ్వం వాయిస్ ప్రతినిధి ) : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం గోవిందగిరి పై తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్మించి నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తూఫాన్ ప్రభావం తో జోరుగా వర్షం పడుతున్నా లెక్క చేయకుండా రంప చొడవరం నుండి ఐ పోలవరం ఆలయం వరకు ఏడు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వచ్చిస్వామి వారిని దర్శించుకున్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా ఈ రోజు శని వారం చార్జి తీసుకునే ముందు శ్రీ కట్టా సింహాచలం (ఐఏఎస్) సతీ సమేతంగా శ్రీ వారినిదర్శించు కున్నారు ఈ సందర్భంగా ఆలయ అధికారులు నారాయణరాజు , శివరామ్ ,సిబ్బంది, భక్తులు,ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయ కర్త నల్లమిల్లి వేంకట రామారెడ్డి స్వాగతం పలికారు.మేళ తాళాలు మధ్య వేదపండితులు సాయిరామశర్మ ఘనపాఠి, అర్చకులు దీవిపార్ధశ్రీనివాస్, గోవర్ధనం శ్రీ మణికంఠాచార్యులు గార్లు ప్రత్యేక పూజలు జరిపించిచారు దర్శనం వేదాశీర్వాదం, అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాదయాత్రగా వచ్చి వర్షాలను సైతం లెక్క చేయకుండా రంపచోడవరం నుండి 7కిలొమీటర్లునడచి చేరుకున్నారు మరియు పరిసర గ్రామాల భక్తులు పాదయాత్ర గా అధికసంఖ్యలో భక్తులు పాల్గొని దర్శనం అనంతర అన్నసమారాధనలో పాల్గొని అన్నప్రసాధం స్వీకరించారు.

# శభాష్ శిరీషమ్మ...!

**- అసెంబ్లీలో మీ ప్రసంగం అద్భుతం , అమోఘం**

**- హర్షం వ్యక్తం చేస్తున్న తెలుగు తమ్ముళ్లు**

ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ : విభజన వల్ల పూర్తిగా నష్టపోయిన ముంపు మండలాల ప్రజల సమస్యలపై , పోలవరం నిర్వాసితుల భాధలను రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి రాష్ట్ర అసెంబ్లీలో గళం విప్పిన తీరు అద్భుతంగా ఉందని ఎటపాక టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు , ఐ టిడిపి క్లస్టర్ ఇంఛార్జి బాచినేని శ్రీకాంత్ కొనియాడారు. ముంపు మండలాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు అతి తక్కువ టైంలో అసెంబ్లీలో తనకు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోని ఎమ్మెల్యే శిరీష చాలా చక్కగా వివరిస్తూ మాట్లాడారని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత గెలిచిన ఏ ఎమ్మెల్యే కూడా అసెంబ్లీలో అవకాశం వచ్చినా ముంపు మండలాల పరిధిలోని సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడలేదని , వైకాపా పాలనలో ఎంతసేపు తమ ప్రభుత్వాన్ని , ముఖ్యమంత్రిని పొగుడుతూ ఉండటం మినహా విలీన మండలాల సమస్యలపై ఏకరువు పెట్టలేదని దుయ్యబట్టారు. అంగన్వాడీ కార్యకర్తగా , అతి తక్కువ వయస్సులో ఎమ్మెల్యేగా భాద్యతలు చేపట్టిన మిరియాల శిరీష దేవి ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను పడుతున్న తపన అద్భుతంగా ఉందన్నారు. పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం అందించి ,



కోరుకున్న చోట పునరావాసం కల్పించే విధంగా చూడాలని ఎమ్మెల్యే కోరినట్టు తెలిపారు. ఇటువంటి ఎమ్మెల్యేను మనకు అందించిన రాష్ట్ర సిఎం చంద్రబాబునాయుడుకు , రాష్ట అసెంబ్లీకి గెలిపించి పంపిన ప్రజానీకానికి వారు కృతజ్ఞతలు చెప్పారు. గోదావరి వరద బాధితుల సమస్యలు పట్ల సిఎం చంద్రబాబు పూర్తి అవగాహన కలిగి ఉన్నారని , ప్రస్తుతం గోదావరి వరదలకు తమ గ్రామాలను వదిలి పునరావాస కేంద్రాలలో తల దాచుకుంటున్న కుటుంబాలకు నిత్యావసరాలు , రూ.3 వేలు చొప్పున పరిహారం ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారని వారిరువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా టిడిపి యువ నాయకుడు నాగబత్తుల వెంకట సుబ్బారావు జన్మదిన వేడుకలు



అమరావతి ( విశ్వం వాయిస్ న్యూస్ )డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం మాచవరం గ్రామపంచాయతీ సర్పంచ్ నాగబత్తుల శాంతకుమారి భర్త మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సర్పంచ్ ఛాంబర్ సభ్యులు నాగబత్తుల వెంకట సుబ్బారావు జన్మదిన వేడుకలు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా అమరావతిలో రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి బాబు రాజేంద్ర ప్రసాద్ , మాజీ మంత్రి దేవినేని ఉమా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ అధ్యక్షులు వానపల్లి లక్ష్మి ముత్యాలు ఛాంబర్ సర్పంచ్ ఛాంబర్ సెక్రటరీ ప్రతాప్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి పడాల రమేష్, రాష్ట్రకమిటీ సభ్యులు సింగంశెట్టి సుబ్బారామయ్య , వినోద్ రాజు జల్లి బాలరాజు , గోగి వసంత్ , చుక్క దనుంజయరావు తదితరులు ఈకార్యక్రమం లో పాల్గొన్నారు.

## డిజైన్ థింకింగ్ కోర్సుకి విశేష ఆదరణ

**- ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి**

**- ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఫ్యాకల్టీ వర్క్షాప్**




రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ఆనంద్ రీజెన్సీ కాటన్ సెమినార్ హాల్లో డిజైన్ థింకింగ్పై శనివారం ఒక రోజు ఫ్యాకల్టీ వర్క్షాప్ నిర్వహించారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని 25 కళాశాలల నుంచి 35 మంది అధ్యాపకులు ఈ వర్క్షాప్నకు హాజరయ్యారు. కార్యక్రమానికి రీసోర్స్ పర్సన్గా ప్రొఫెసర్ దువ్వూరి సత్యనారాయణ హాజరుకాగా, యూనివర్సిటీ నుంచి డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ శివశంకర్, అసిస్టెంట్ డైరెక్టర్ వివిఎస్ ప్రదీప్, ఏరియా మేనేజర్, స్టేట్ హెడ్ ఆఫ్ అడ్మిషన్స్ చెరుకూరి శ్రీను విచ్చేసారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన జాతీయ విద్యావిధానంలో భాగంగా డిజైన్ థింకింగ్ కోర్సుకి విశేష ఆదరణ వస్తోందని వెల్లడిరచారు. తమ యూనివర్సిటీలో ఇంజనీరింగ్, సైన్స్ విద్యార్థులకు ఇప్పటికే బోధన జరుగుతోందన్నారు. సొంతంగా ఉద్యోగావకాశాలు కల్పించుకోవడంతో పాటు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ఈ కోర్సు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నూతనంగా, వినూత్నంగా అర్థమయ్యేలా చెప్పడం కూడా ఈ కోర్సులో భాగమని తెలిపారు.

# విలేకర్ల పేరుతో రూ. 10,000 స్వాహా చేసిన డాక్టర్... !

**పెదమల్లాపురం ప్రభుత్వ వైద్యులు సందీప్ చేతివాటం**

**సిబ్బంది నుంచి వసూలు చేసిన ఎంపీహెచ్ఎ**

**ఏడు నెలలైనా సిబ్బందికి తిరిగి ఇవ్వని వైనం**

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్నట్టు పాత్రికేయుల ప్రమేయం లేకుండానే పాత్రికేయుల పేరు చెప్పి వారికి ఇవ్వాలంటూ కొందరు మధ్యవర్తులుగావ్యవహరిస్తూ సొమ్ములను వసూలు చేయడం ఆపై పాత్రికేయులకూ ఇవ్వకుండా స్వాహా చేయడం సర్వసాధారణం అయ్యింది. 2019 డిసెంబరు 20 నుంచి కరోనా మహమ్మారి మన ప్రపంచాన్ని ఆవరించాక ఈ తరహా వ్యవహారం మరింత పరాకాష్టకు చేరుకుంది. కరనా వల్ల అన్ని వర్గాల ప్రజానీకం మాదిరిగానే పాత్రికేయ కూడా రంగం ఒక్కసారిగా ఇబ్బందుల్లో పడింది. దీంతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న పాత్రికేయులకు కొన్ని ఆపన్న హస్తాలుఉచిత రీతిన సాయమందించాయి. దీనిని ఆసరాగా తీసుకుని పాత్రికేయుల సహాయార్థం విరాళాలను సేకరించిన కొందరు నిజాయితీగా పాత్రికేయులకు వస్తు, నగదు రూపేణా అందిస్తే మరి కొందరు హాయిగా స్వాహా చేసేసారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని అక్రమ, సక్రమ క్వారీలు, క్రషర్లు, ఇటుక బట్టీలు, రియల్టర్లు, ఫ్యూయల్ ఫిల్లింగ్ స్టేషన్లు, జాతీయ రహదారిపై నల్ల వ్యాపారులు... ఇలా ఒకటేమిటి ఇతరత్రా మార్గాల నుంచి పాత్రికేయుల సహాయార్థం పాత్రికేయుల ప్రమేయం లేకుండా, వారికి తెలియకుండానే వసూలు చేసిన దాదాపు కోటి రూపాయల వరకూ స్వాహా పర్వం కొనసాగింది. ఇదే కోవలో శంఖవరం



మండలం పెదమల్లాపురం ప్రభుత్వ ఆస్పత్రి కేంద్రంగా ఈ ఏడాది జనవరి సంక్రాంతి సందర్భం నేపథ్యంలో మరో స్వాహా పర్వం జరిగింది. ఆస్పత్రి ప్రధాన వైద్యులు సందీప్(డిడిఓ), ద్వితీయ వైద్యురాలు ఏలూరి సౌమ్యశ్రీ, ఎంపీహెచ్ఈఓ. కాకి ప్రసాద్, ఎంపీహెచ్ఎస్. వినోద్, ల్యాబ్ టెక్నీషియన్ నాయుడు, ఫార్మాసిస్ట్ కృష్ణ, స్టాఫ్ నర్సులు బిందు, వరలక్ష్మి, ఎఫ్ఎన్ఓ. కృష్ణవేణి, హెల్త్ విజిటర్ టి.అమ్మాజీ, అటెండర్ శివ, ఏడుగురు ఎంఎల్.హెచ్.పీలు, శానిటరీ వర్కర్, 14 మంది ఆశా కార్యకర్తలతో తోపాటు మరి కొంత మంది సిబ్బంది ఉన్నారు. ఆస్పత్రి సిబ్బంది కుటుంబాల శుభకార్యాలకు బంగారు కానుకలకు, విలేకర్ల సంక్షేమానికి ఇవ్వాలని చెప్పి మన సిబ్బంది నుంచి కొంత మొత్తం నగదు వసూలు చేయాలని ఎంపీహెచ్ఈఓ. కాకి ప్రసాదుకు డిడిఓ సందీప్ డిసెంబర్ - జనవరిలో పురమాయించారు. దీంతో ఆయన చచ్చీ చెడీ సిబ్బంది నుంచి సుమారు రూ. 10,000 లకు పైగానే వసూలు చేసారు. నెలకు రూ. 10,000 జీతం తీసుకుంటూ, నెలంతా తమ 1,000 కుటుంబాల పరిధిలోని ప్రజలకు సేవలను అందించేందుకు స్వీయ రవాణా, భోజనం, అల్పాహారం ఖర్చులకు రూ. 2,000 వరకూ పోగా మిగిలిన రూ. 8,000 లతో కుటుంబాలను నెట్టుకొస్తున్న ఆశా కార్యకర్తలు మాత్రం అప్పనంగా సొమ్ములను అప్పగించి వలసి వచ్చినందుకు కళ్ళ నీళ్ళు పెట్టుకున్నారు. పెద్ద ఉద్యోగులు సరే చిన్న ఉద్యోగులం ఎలా ఇవ్వగలం అంటూ వారి బాధను ఒకరికొకరు చరవాణీలో పంచుకున్న నమోదైన సంభాషణ కూడా ఇతరుల చరవాణీల ద్వారా జనంలోకి చేరింది. ఇంత జరిగినా వసూలైన సొమ్ములో కానుకలకు కొంత పోనూ మిగిలిన మొత్తం చాలా రోజుల పాటు సదరు వైద్యుడు తన దగ్గరే ఉంచేసు కున్నారు. చివరకు ఆ సొమ్ములను విలేకర్లకు గాని, ఆ సొమ్ములు ఇచ్చిన తన సిబ్బందికి గాని తిరిగి ఇవ్వలేదు. ఇలా ఏడు నెలల పొద్దు పోయింది. చివరకు తేలింది ఏమంటే మద్యపాన ప్రియుడైన వైద్యులు సందీప్ ఆ రూ. 1,000 లను హాయిగా తాగేసారట. ఇదే విషయమై ప్రధాన వైద్యులు సందీప్ ను 17.07.2024న ఉదయం 10.45 గంటలకు "విశ్వం వాయిస్" విలేకరి చరవాణీలో వివరణ కోరగా సొమ్ములు వసూలైన విషయం నిజమే నన్నారు. ఆ సొమ్ములను తాము విలేకరులకు ఇవ్వలేదని, అయితే ఎవరు ఎంత ఇచ్చిందనే వివరాలను పుస్తకంలో రాసామనీ, పుస్తకం చూస్తే గాని పూర్తి వివరాలు చెప్పలేననీ, ప్రస్తుతం ప్రయాణంలో ఉన్నానీ, తర్వాత ఫోన్ చేసి మీకు చెప్తానని వివరణ ఇచ్చారు. అయితే ఈ విషయమై తనకేమీ తెలియదని, తెలుసుకుంటానని ద్వితీయ వైద్యురాలు సౌమ్యశ్రీ చరవాణీలో వివరణ ఇచ్చారు.

# రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గా కట్టా సింహాచలం బాధ్యతలు స్వీకరణ



రంపచోడవరం, జులై 27 ( విశ్వం వాయిస్ ప్రతినిధి ) :- రంపచోడవరం నూతన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా కట్టా సింహాచలం ఈ రోజు ఉదయం 10:30 గంటలకు పదవి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా సీతపల్లి గడి బాపనమ్మ ఆలయం , ఐ పోలవరం సమీపంలోని వెంకటేశ్వర స్వామి ఆలయాల కు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వారి చాంబర్లో వేదమంత్రాల నడుమ ప్రాజెక్ట్ అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఐటీడీఏ ఏపీవో జనరల్ సి హెచ్. శ్రీనివాసరావు, ఐటీడీఏ పరిపాలన అధికారి డివన్వి రమణ మరియు సిబ్బంది నూతన ప్రాజెక్టు అధికారి వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని గిరిజన సమస్యలు తెలుసుకొని పరిష్కరించే విధంగా ప్రత్యేక టీములు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎప్పటికప్పుడు అందే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా అందరు అధికారులతో, సిబ్బందితో ముందుకు సాగడం జరుగుతుందని ఆయన తెలిపారు .ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపార ఐపోల వరంసమీపంలోని తిరుమల తిరుపతి దేవస్థానం గుడి దగ్గర కళ్యాణ మండపం కొరకు స్థలం కావాలని ఆలయ అధికారులు కోరగా స్థలం ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు . అనంతరం నూతన ప్రాజెక్ట్ అధికారి వారిని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె. అబూ సలాం, పి హెచ్ ఓ. చిట్టిబాబు, ఉపాధి హామీ పథకం ఏపీ డి జి. శ్రీనివాసరావు, ఎస్ ఓ టి. మార్తమ్మ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు నూతన ప్రాజెక్టు అధికారి వారిని మర్యాదపూర్వకంగా కలిశారు

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం ..




ఏలేశ్వరం ,విశ్వం వాయిస్ న్యూస్..ఏలేశ్వరం:స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్ష సప్తాహ్ ఆరో రోజు కృత్యంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలోప్రధానోపాధ్యాయురాలు ఎన్. లక్ష్మీ తులసి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా స్వచ్ఛమైన గాలి, వాహనాల ద్వారా వచ్చే వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చని ఆమె అన్నారు. అంతేకాకుండా పాఠశాల విద్యార్థులకు మొక్కలు నాటడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పుతోందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెన్నా శ్రీనివాసరావు,ఎ. సూరన్న దొర,ఏవీ చారీ,జే. ఏసుబాబు ఒకేషనల్ ట్రైనర్స్ డి. శివాజీ,బి. మహేష్, తదితరు ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పునరాస కేంద్రం చందా సత్రం లో ఉన్న వరద బాదితులను పరామర్శించిన...

**- సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:భారీ వర్షాలు వరదలు కారణంగా పునరాస కేంద్రం చందా సత్రం ఉన్న వారిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగిందని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు అన్నారు. శనివారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు శ్రీ ఉమా మార్కండేశ్వర స్వామి వారి ఆలయం దగ్గరలో వున్న చందా సత్రం పునరావాస కేంద్రంలోని గోదావరి వరద బాధితులు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ముఖ్యమంత్రి చెప్పిన ప్రకారం ఇక్కడ ఉన్నటువంటి ప్రతి ఒక్క కుటుంబానికి రు. 3వేల చొప్పున ఇవ్వటం జరుగుతుందన్నారు. అలాగే 25 కిలోల బియ్యం, లీటర్ ఆయిల్ ప్యాకెట్, కిలో ఉల్లిపాయలు, కిలోబంగాళదుంప, కిలో కందిపప్పు పునరావాసంలో వున్న బ్రిడ్జ్ లంక కుటుంబం వారికి ఇవ్వటం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ఇక్కడ ఉన్నటువంటి బాధితులను పరామర్శించి వారి యొక్క ఇబ్బందులు తెలుసుకున్నారు. వీరికి కావలసినటువంటి సదుపాయాలను సమకూరుస్తామని తెలియజేశారు. ఇక్కడున్నటువంటి ప్రజలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం మరియు రాత్రి భోజనం సమకూరుస్తామని తెలియజేశారు. శాసనసభ్యుల వెంట చంద్ర సత్రం ఎక్స్ చైర్మన్, ఎన్. దీపు,టౌన్ ప్రెసిడెంట్, రెడ్డిమని,వాట్ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజలు తదితరులు వున్నారు.

## నూతన ఎస్పీని కలిసిన గన్ని, ఆదిరెడ్డి

**- శాంతిభద్రతలను మెరుగుపరచాలని సూచన**



రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నరసింహ కిషోర్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ కార్యాలయంలో కలిసిన గన్ని కృష్ణ ఆయనకు మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో గాని, నేరాలను అదుపు చేయడంలో గాని తనదైన మార్కు వేసుకోవాలని ఆకాంక్షించారు. గన్ని వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు ఆడారి లక్ష్మీనారాయణ ఉన్నారు.

## ముంపు బారిన పడిన ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల

**తక్షణమే రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన బత్తుల**



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం బొబ్బిల్లంక - ములకల్లంక మధ్య వరద ఉధృతి మరింత పెరగడం వలన గ్రామాల్లో గల ఏటి గట్లు అన్నీ వరద తాకిడికి కొట్టుకుపోవడం వలన ఇరు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడమే కాకుండా గ్రామాల్లో పంట పొలాలు పూర్తిగా నీటమునిగి తీవ్ర నష్టం వాటిల్లింది. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ , రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, సంబంధిత అధికారులతో కలిసి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా బలరామకృష్ణ మాట్లాడుతూ, భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాల వివరాలను సేకరిస్తున్నామన్నారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని, ఆదేశాలు జారీ చేశారు. జల వనరుల శాఖ, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు ఎల్లప్పుడు గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు. ములకల్లంక, బొబ్బిల్లంక గ్రామాల మధ్య ఏళ్ల తరబడి సమస్యగా ఉండిపోయిన బ్రిడ్జ్ నిర్మాణ పనులనుపై ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చించామన్నారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలు, అప్రమత్తంగా ఉంటూ లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు..

## అక్షయ ఆర్థిక సేవలు




విశ్వం వాయిస్ రావులపాలెం ఐ పోలవరం మండలం జి మూల పొలం గ్రామానికి చెందిన పాలెపు వరలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ కారణంగా వారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం కారణంగా వైద్యం చేయించుకునే స్తోమత లేక అక్షయ సేవా సంస్థను సహాయం కోరగా సంస్థ నుంచి 10000. రూపాయలు సంస్థ సభ్యులు దండు ప్రోలు విజయ్ 5000. లంకె వెంకటేశ్వర్లు .1000. కోట సూర్య కుమారి 500 పువ్వల పురుషోత్తం 500 . మిరియాల సుబ్బరాజు 500 యడ్లపల్లి అరుణ 500 కర్రీ ఈశ్వరరావు 500 . శ్రీనివాస రెడ్డి 500 దండుప్రోలు ఆదినారాయణ 500 . సంఘాని వీరబాబు 500 మొత్తం 20000. (ఇరవై వేల రూపాయలు) అక్షయ సేవా సంస్థ సభ్యులు చేతుల మీదుగా కాకినాడ మెడికేర్ హాస్పటల్ వెళ్లి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి స్పందించి సహకరించిన సభ్యులందరికీ సంస్థ తరపున ధన్యవాదాలు తెలియచేశారు

## 105 వారం సాయిప్రియ సేవా సమితి అన్నదానం



శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంతలో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాటసారులకు నిర్వహించిన డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం ఈ శనివారం కూడా విజయవంతంగా జరిగింది. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ హోల్ సేల్ కిరాణా, జనరల్ స్టోర్స్ యజమాని, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో 105 వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సందర్భంగా మధ్యాహ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం మధ్యాహ్నం కూడా 11- 2 గంటల మధ్య వర్షంలో సైతం మొత్తం 800 మందికి అన్నదానం చేసారు. పైన భారీగా వర్షం కురుస్తున్నప్పటికీ టార్పాలిన్ టెంటుల క్రింద ఈ అన్నదానం నిర్విఘ్నంగా సాగింది. సమయానికి అన్నార్తుల క్షుద్బాధను తీర్చి సంతృప్తి పరచింది. దీంతో అన్నదానాన్ని స్వీకరించిన వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రంలో ఆహార వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లం కిషోర్, దుర్గాడకు చెందిన తోగర స్వామి, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీనులను జ్యోతుల శ్రీనివాసు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆదరణ ఉన్నంత వరకూ ఈ ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం ప్రతీ శనివారం మధ్యాహ్నం పూట నిరవధికంగా కొనసాగుతూ ఉంటుందని, ఈ అన్న సదుపాయ కేంద్రం ఆశయానికి అనుగుణంగా అర్హులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చింది.

## రాజధాని అభివృద్ధి ఎన్డీఏ కూటమితోనే సాధ్యం-కొల్లా..



ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్..ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో రాష్ట్ర రాజధాని అమరావతికి రైల్వే లైన్ నిర్మాణానికి నిధులు కేటాయించడం తో అన్నవరం రైల్వే బోర్డు మెంబర్ కొల్లా శ్రీనివాస్ హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రాజధాని లేకుండా ఐదు సంవత్సరాలు పాలించిందని ఎద్దేవా చేశారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో రాజధాని అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం తో రాజధాని అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతున్నాయన్నారు. రాజధానికి రైల్వే లైన్ నిర్మాణంతో మరింత శోభ సంతరించుకుంటుందన్నారు. ఏపీ రైల్వే అభివృద్ధికి బడ్జెట్ లో 9,151 కోట్లు కేటాయించిన రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ కి రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన కొనయాడారు. అమరావతి రైల్వే లైన్ అభివృద్ధి కి 2000 కోట్ల తో పనులు ప్రారంభిస్తారని మంత్రి చెప్పడం హర్షణీయమని,ప్రధాని నరేంద్ర మోడీ 2047 నాటికి వికసిత భారత్,వికసిత ఆంధ్ర లక్ష్యం గా పని చేస్తున్నారని శ్రీనివాస్ పత్రికా సమావేశంలో తెలియ జేశారు.

## శ్రీ రూపులమ్మ అమ్మవారికి ఆషాడ చీర సారె కార్యక్రమం ..



ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్..ఏలేశ్వరం:ఏలేశ్వరం నగర పంచాయతీ మార్కెట్ వద్ద వేంచేసి ఉన్న గ్రామ దేవత శ్రీ శ్రీ రూపులమ్మ అమ్మవారికి ఆషాడ మాస చీర సారే శుక్రవారం విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, భారతీయ జనతా పార్టీ సారథ్యంలో అమ్మవారికి సమర్పించారు. పట్టణంలోని బాలాజీ చౌక్ సెంటర్,పురవీధుల గుండా బిజెపి,ఆర్ఎస్ఎస్,విహెచ్పి సభ్యులు అంతా కలిసి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారి చీర 108 రకాల పిండి వంటలతో సారేను అమ్మవారి ఆలయంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యదర్శులు అలమండ దుర్గా వెంకట ప్రసాద్,కటకం కిరీటిబాబు, భారతీయ జనతా పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు,బిజెపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఘట్టెం వెంకటరమణ,విహెచ్పి సభ్యులు రాతికొండ వెంకటకృష్ణారావు,ఏలేశ్వరం ఆర్యవైశ్య పట్టణ నాయకులుగొల్లపూడి సత్యనారాయణ,తూముర్తి గురవయ్య, విహెచ్పి, ఆర్ఎస్ఎస్, బిజెపి,విహెచ్పి మహిళ సభ్యులు,సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

## రాష్టానికి అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వం

**- ప్రత్యేక హెూదా కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు కేంద్రాన్ని డిమాండ్ చేయాలి**

**- ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ డిమాండ్**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం చేసిందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్ అన్నారు. శనివారం రాజమహేంద్రవరం పేపర్ మిల్లు వద్ద గల శ్రీకృష్ణ సాయి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టికె విశ్వేశ్వరరెడ్డి తో కలిసి ఆయన మాట్లాడుతూ అమరావతి నిర్మాణానికి రూ. 15,000 కోట్లు ఇచ్చినట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్తో పాటు కూటమి నేతలు అంతా సంబరాలు చేసుకుంటున్నారని, అయితే కేంద్రం ఇచ్చింది గ్రాంట్ కాదుని కేవలం రుణం మాత్రమే అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ మద్దతుతో నడుస్తుందని ఈ సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా డిమాండ్ చేయాలని కోరారు. బీహార్ ప్రభుత్వం ప్రత్యేక హెూదా కోరిందని మరి వీరెందుకు కోరడం లేదని ప్రశ్నించారు. మూడు కండువాల నేతలు మోడీ జపం చేయకుండా ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి 15 వేల కోట్లు దీర్ఘకాలిక అప్పు ఇస్తామంటున్నారని రాజధానికి గ్రాంట్లు సాధించాలని కోరారు. విభజన హామీలపై కేంద్రం ఏ ఒక్కటీ స్పష్టత చేయలేదని అన్నారు. విశాఖ ఉక్కు, రైల్వే జోను, ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజీ పై ఎందుకు మాట్లాడలేదని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఆంధ్ర ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కేంద్రం ప్రకటించిన బడ్జెట్లు సవరించి రాష్ట్రానికి ప్రత్యేక నిధులు తీసుకురావాలని కోరారు. బడ్జెట్ సమావేశాల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పేర్లను పదేపదే ప్రస్తావించారు తప్ప రాష్ట్రానికి నిధులు కేటాయించింది ఏమీ లేదని విమర్శించారు. కేంద్రంలో నడుస్తున్నది ఎన్డీఏ ప్రభుత్వాం అని నరేంద్ర మోడీ వద్ద ఒత్తిడి చేసి రాష్ట్రానికి కావలసిన నిధులను తెచ్చుకోవచ్చునని సూచించారు. ఒక్క గుజరాత్ రాష్ట్రానికే రైల్వేల కోసం లక్ష కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో గత 20 సంవత్సరాలు కాలంగా ఎవరు ఎన్ని అప్పుడు తీసుకువచ్చారు అవి ఎక్కడ ఖర్చు చేశారు దానిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతి పేరు మారుస్తారని ప్రచారం జరుగుతుందని పేర్లు మార్చడం పెద్ద పని కాదని బోర్డులు మార్చితే సరిపోతుంది అన్నారు. చంద్రబాబు విడుదల చేసిన శ్వేత పత్రాలలో నిజం లేదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల పక్షాన నిలబడి ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజల కు జరుగుతున్న అన్యాయంపై జగన్ నిలదీయాలని అంతేకానీ తనపై దాడులు ఆపాలని ధర్నా చేయడం సరికాదని అన్నారు. విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు టి.కె విశ్వేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సోడదాసి మార్టిన్ లూథర్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బాలేపల్లి మురళి, కాంగ్రెస్ నాయకులు బోడ వెంకట్, చింతాడ వెంకటేశ్వరరావు, కిషోర్ జైన్, బత్తిన చంద్రరావు తదితరులు పాల్గొన్నారు

## ఇప్పన పాడు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్ పి కృష్ణారావు...



మండపేట రూరల్...విశ్వం వాయిస్ న్యూస్:- మండపేట మండలం ఇప్పాన పాడు రూరల్ పోలీస్ స్టేషన్ ను శనివారం డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి కృష్ణారావు సందర్శించారు .రికార్డులు పరిశీలించారు. రూరల్ సీఐ శ్రీధర్, ఎస్ ఐ చైతన్య లతో శాంతి భద్రతల పరిరక్షణ అంశాలపై చర్చించారు. అనంతరంసురుచి ఫుడ్స్ పీ ఆర్ ఓ ఉప్పలపాటి రామభద్రరాజు వర్మ ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్శలువా తో సత్కరించారు. సురుచి బాహుబలికాజాను అందజేశారు.

## డా. అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: భారత మాజీ రాష్ట్రపతి డా. ఎ.పి .జె. అబ్దుల్ కలాం వర్ధంతి పురస్కరించుకుని పీస్ ఫర్ పీపుల్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్యాపురం నన్నయ్య మునిసిపల్ కార్పొరేషన్ జూనియర్ కాలేజి లో ఘనంగా జరిపారు. డా. కలాం చిత్రపటానికి సంస్థ ప్రతినిధులు పూలమాల వేసి నివాళులర్పించారు. సంస్థ గౌరవ కార్యదర్శి దేవత సుధాకర్ తొలుత స్వాగతం పలుకుతూ 'మిసైల్ మేన్' గా కీర్తింపబడిన అబ్దుల్ కలాం భారత దేశంలో మరువలేని స్ఫూర్తి దాత అని కొనియాడారు. సంస్థ అధ్యక్షులు లంక సత్యనారాయణ మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించి పట్టుదలతో గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగి దేశ రక్షణ వ్యవస్థ పటిష్టం చేసి , రాష్ట్రపతిగా తనదైన శైలితో నిర్వహించి, అత్యున్నత 'భారత రత్న'పురస్కారం పొందటం గర్వకారణమన్నారు. నేటి విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. సంస్థ ఉపాధ్యక్షులు గువ్వల వెంకటేశ్వ రరావు, గుదే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డా. కలాం వ్యక్తిత్వం అందరూ అలవర్చుకోవాలన్నారు. ఈసందర్భంగా డా. అబ్దుల్ కలాం జీవితానికి సంబంధించిన పుస్తకాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు చల్లగాలి వెంకట రామరాజు, సంయుక్త కార్యదర్శి లక్కోజు వీరభద్రరావు, కోశాధికారి ఎస్.ఎ.నాయుడు, కడియాల వీరభద్రరావు, పమిడిపల్లి కోటేశ్వరరావు, తంగేటి దుర్గా ప్రసాద్, కె.ఎల్. నరసింహారెడ్డి, ఎ.గౌరీష్ బాబు, వై. సూరిబాబు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.వి.ఆనంద్, స్టాఫ్ గౌరీనాథ్, ఎన్.జి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరూ పట్టించుకోని మృతదేహానికి అంత్యక్రియల నిర్వహణ

**ఏ దిక్కు లేని వారికి దేవుడే దిక్కు అని చాటిన**
**- తణుకు పైడిపర్రు - తేతలి లయన్స్ క్లబ్, ఉందుర్తి పాల్ ఫౌండేషన్**

–తణుకు, విశ్వం వాయిస్ న్యూస్:తణుకు పైడిపర్రు – తేతలి లయన్స్ క్లబ్, ఉందుర్తి పాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం చేసారు. 45 సంవత్సరాల సుబ్బారావు అనే వ్యక్తి మృతి చెందడంతో. ఎవరూ రాకపోవడంతో కుటుంబ సభ్యులు, పోలీసుల సమాచారం ప్రకారం, మృతదేహానికి ఉందుర్తి పాల్ ఫౌండేషన్ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, సన్ షైన్ హాస్పిటల్ డాక్టర్ శోభ శరన్ ఆర్థిక సహాయంతో అంత్యక్రియలు జరిగాయి. పైడిపర్రు –తేతలి లయన్స్ క్లబ్ ,ఉందుర్తి పాల్ ఫౌండేషన్ సేవలను ప్రజలు అభినందించారు. సమాజ సేవ చాలా అవసరమని, మనం కూడా ఈ సేవకు చేయూతనిద్దాం అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. చైర్మన్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ సేవ చేయడానికి మనసు ముఖ్యం అని పేర్కొన్నారు. ఆర్థిక సహకారం ఇచ్చిన దాతలకు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో



పైడిపర్రు –తేతలి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ , ఉందుర్తి పాల్ ఫౌండేషన్ చైర్మన్ ప్రసన్నకుమార్, కొమ్ము మహేష్, నేకూరి తరుణ్, దున్న అమర్ బాబ, మందపల్లి రాకేష్,సిర్రా కార్తిక్, మరియు పాల్ పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్ గంధం సునీత**

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:జాతీయ న్యాయసేవాధికార సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం తూర్పు గోదావరి జిల్లాలో ఈ దిగువ తెలుపబడిన అన్ని కోర్టుల యందు సెప్టెంబర్,14న(శనివారం) జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తూర్పు గోదావరీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్ గంధం సునీత శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. రాజమహేంద్రవరం,అమలాపురం , కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, రామచంద్రపురం, రాజోలు, ఆలమూరు, తుని , ముమ్మిడివరం, కొత్తపేట, ప్రత్తిపాడు , అనపర్తి, రంపచోడవరం, అడ్డతీగలఈ జాతీయ లోక్ అదాలత్ నందు, కోర్టులలో పెండింగ్ లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు



మరియు ప్రీ-లిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరింపబడును. కావున కక్షిదారులందరు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకుని జిల్లా వ్యాప్తంగా జరుగు జాతీయ లోక్ అదాలత్ నకు ది. 14.09.2024 న (శనివారం) ఉదయం 10 గంటల నుండి తమ యొక్క కేసులను ఆయా కోర్టుల నందు పరిష్కరించు కొనవలసినదిగా తెలియజేయడమైనది.

# రాజమండ్రి -ఏలూరు..రాజమండ్రి - కాకినాడ నూతన బస్సు సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆర్టీసీ ఎప్పుడు ముందుంటుందని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు రాజమండ్రి – ఏలూరు,రాజమండ్రి – కాకినాడ నూతన బస్సు సర్వీసులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఆర్టీసీ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ వ్యవస్థ అంటే ఒక నమ్మకమని,ప్రజలను తమ యొక్క గమ్య స్థానాలకు సురక్షితంగా తీసుకువెళ్లే వ్యవస్థ ఏదైనా ఉందంటే అది ఆర్టీసీ అని తెలియజేశారు. ఇప్పటికే రాజమండ్రి నుంచి అనేక సర్వీస్ లు ఉన్నాయని, అయినప్పటికీ ప్రజలకు ఉత్తమమైన సర్వీసులు అందజేయాలనే ఉద్దేశంతో రాజమండ్రి నుంచి ఏలూరు కు ఒక బస్సు సర్వీసు, రాజమండ్రి నుంచి కాకినాడకు రెండు బస్సుల సర్వీసులను ప్రారంభించుకున్నామన్నారు. ఆర్టీసీ భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ఎప్పటికప్పుడు తమ సేవలను విస్తరిస్తూ ప్రయాణికుల ప్రయాణికుల మన్ననలు పొందుతూ ముందుకెళుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ఆర్టీసీ కార్యాచరణను కొనసాగిస్తూ ముందుకు వెళుతూ ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు మేరకు



ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తమ బాధ్యతలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికీ ఉచిత ఇసుక పాలసీని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలను ప్రజలకు అందించడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చే ప్రయత్నంలో రవాణా శాఖ తో చర్చలు జరిపామని రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు



ప్రయాణం అమలు చేస్తారని తెలియజేశారు. ఆగస్టు 15వ తేదీన అన్నా క్యాంటీన్ కూడా ప్రారంభించుకొనున్నా మన్నారు. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిటిఓ,కె.షర్మిల అశోక్,డి ఎం,డిపో మేనేజర్,ఎస్.కె. శబ్బం, బస్సు ఓనర్స్, సూపర్వైజర్స్,సెక్యూరిటీ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అబ్దుల్ కలాంను యువత స్ఫూర్తిగా తీసుకుని ఎదగాలి



=రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:మిసైల్ మేన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన అబ్దుల్ కలాంను యువత, విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ గంగిరెడ్డి కోరారు. యాంకర్ చోటు ఆధ్వర్యంలో శనివారం భారతరత్న,మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 9వ వర్ధంతి వేడుక నందం గనిరాజు జంక్షన్ లో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. జక్కంపూడి రాజా,గంగిరెడ్డి, ఆదిత్య డిగ్రీ కళాశాల అధ్యాపకుడు నాగేశ్వరరావు,ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ కె.మహేశ్వరి,ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ అబ్దుల్ కలాం శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలిపారని కొనియాడారు. గంగిరెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టిన అబ్దుల్ కలాం సైంటిస్టుగా చేసిన కృషి మరువలేనిదని అన్నారు. 9వ తరగతి చదివే సమయంలో ఆకాశంలో పక్షి ఎగరడం చూసి తాను సైంటిస్ట్ గా అలా ఎగిరే వాటిని కనిపెట్టాలని కలగని దానిని సాధించారని కొనియాడారు. పిల్లలకు పాఠాలు చెప్పి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలనేది అబ్దుల్ కలాం కోరిక అని తెలిపారు. రాజమండ్రిలో అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేసి కార్యక్రమాలు నిర్వహిస్తున్న యాంకర్ చోటును అభినందించారు. చోటు మాట్లాడుతూ అబ్దుల్ కలాంను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరా

# మానవత్వాన్ని చాటుకున్న మాతా రమాబాయి..అంబేద్కర్ ఫౌండేషన్..

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం మునిపల్లెలో ఇల్లు కాలిపోయి నిరాశ్రయులైన తిరుకోటి సురేష్, భవాని ల కుటుంబాన్ని మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్ చైర్మన్ పుణ్యమంతుల రజిని ఆధ్వర్యంలో సభ్యులు కలిసి బాధిత కుటుంబానికి కొందరు దాతలు అందించిన విరాళంతో బాధిత కుటుంబ సభ్యులందరికీ నూతన వస్త్రాలు, నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన సంఘటన గురించి ఫౌండేషన్ చైర్మన్ పుణ్యమంతుల రజిని బాధిత కుటుంబాన్ని అడిగి తెలుసుకున్నారు. తమ ఫౌండేషన్ ద్వారా ఆపదలో ఉన్న ఎన్నో కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని ఈ సందర్భంగా ఆమె మీడియాకు వివరించారు. అలాగే ముమ్మిడివరం మండలం అనాతవరం గ్రామంలో ఇటీవల కిడ్నీ ఆపరేషన్ చేయించుకుని తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న కటికల రమణి ని కూడా ఫౌండేషన్ వారు కలిసి ఆమెకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బీర ప్రమీల, జంగా తనూజ , తాళ్ల లలిత , తాళ్ల పద్మ , ముత్తాబత్తుల వరలక్ష్మి, అయితాబత్తుల సత్యవతి, జనిపెల్ల సీత , తాళ్ల సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ చైతన్య స్కూల్ లో ఎలక్షన్స్ పై అవగాహన....

మండపేట రూరల్...స్థానిక తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్లో ఎలక్షన్స్ పై అవగాహన కల్పిస్తూ స్కూల్ లీడర్స్ ను ఎన్నుకునే విద్యార్థులు ఎలక్షన్స్ ను నిర్వహించామని స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ తెలియజేశారు. ప్రతి విద్యా సంవత్సరం విద్యార్థుల లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధంగా విద్యార్థులకు రాష్ట్ర ఎన్నికల ప్రక్రియను తెలియజేసే తట్టుగా ఈ ఎన్నికలు నిర్వహిస్తామని రీజనల్ ఇంఛార్జి నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నామినేషన్ ప్రక్రియ, ఎలక్షన్ ఆఫీసర్, బ్యాలెట్ పేపర్ మరియు బ్యాలెట్ బాక్స్ వంటి వాటి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ విద్యాసంవత్సరానికి తమ లీడర్ నీ ఎన్నుకునే ప్రక్రియలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో చైతన్య వంతంగా తమ ఓటుహక్కును వినియోగించు కున్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులుకు సొసైటీకి సంభందించిన విషయాలు తెలిసి విలువలు పెంపొందుతాయి అని మరియు ఎన్నికల పై పూర్తి అవగాహన కలుగుతుందని తల్లి దండ్రులు మేనేజ్మెంట్ ను కొనియాడారు. ఈకార్యక్రమంలో రీజనల్ ఇంఛార్జి నరేష్ ,డీన్ రాఘవరెడ్డి,సి బ్యాచ్ ఇంఛార్జి మల్లికార్జున,తదితరులు పాల్గున్నారు..



# ఒకే ట్రాక్‌పైకి నాలుగు రైళ్లు..



ఒడిశా,జూలై 27,ఆంధ్రాపవర్: రైల్వేకు సంబంధించిన వీడియో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఒడిశాలోని భువనేశ్వర్‌లో లింగరాజ్ స్టేషన్ వద్ద నాలుగు రైళ్లు ఒకే ట్రాక్‌పై ఉన్న వీడియో సామాజిక మాధ్యమాల్లో తెగ సర్క్యులేట్ అవుతోంది. వరుస రైలు ప్రమాద ఘటనల నేపథ్యంలో ఈ వీడియో బయటకు రావడం ఆందోళనకు కారణమైంది. దీంతో పలువురు రైల్వేలోని భద్రతా లోపాలకు ఈ వీడియో అద్దంపడుతోందంటూ షేర్ చేయడం మొదలు పెట్టారు. ఈ క్రమంలో వీడియోపై ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పష్టతనిచ్చింది.లైన్‌మెన్ సాహసం.. తాడుపై నడుచుకుంటూ వెళ్లి విద్యుత్ సరఫరా పునరుద్ధరణభువనేశ్వర్‌లోని లింగ్‌రాజ్ రోడ్డు పాసింజర్ హాల్ట్ వద్ద ఒకే లైన్‌లో నాలుగు రైళ్లు ఉన్న వీడియోను ఓ జాతీయ మీడియా తొలుత ట్వీట్ చేసిందని ఈస్ట్‌కోస్ట్ రైల్వే పేర్కొంది. ఈ క్రమంలో మిగిలిన మీడియా ఛానెళ్లూ దాన్ని అనుసరించాయని ఆక్షేపించింది. సంబంధిత వీడియో ఆటో సెక్షన్‌లోనిదని, ఆ సెక్షన్‌లో ఒకే ట్రాక్‌పై అనేక రైళ్లు నిలవొచ్చని పేర్కొంది. ఇదేమీ భద్రతాపరమైన లోపం కాదని స్పష్టంచేసింది. సెక్షన్ కెపాసిటీ, భద్రతను పెంచడం ఈ సాంకేతికత ఉద్దేశమని తెలిపింది. రోజూ వందలాది రైళ్లు ఈ ఆటో సిగ్నలింగ్ సెక్షన్‌లోనే రాకపోకలు సాగిస్తుంటాయంటూ పేర్కొంది. ఈ తరహా వార్తలు రైల్వే ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా.. ప్రచురించే ముందు ధ్రువీకరించుకోవాలని మీడియాకు హితవు పలికింది.

# గోదావరి వరద ముంపు ప్రాంతాల్లో మంత్రుల బృందం పర్యటన



పోలవరం,జూలై 27,ఆంధ్రాపవర్: వైకాపా హయాంలో నిర్వాసితులను గాలికి వదిలేశారని ఏపీ మంత్రులు విమర్శించారు. గోదావరి వరద కారణంగా ఇబ్బందులు పడుతున్న నిర్వాసితులను పరామర్శించాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రుల బృందం శనివారం పోలవరం విలీన మండలాల్లో పర్యటించింది. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి, హోం మంత్రి వంగలపూడి అనితతో కూడిన మంత్రుల బృందం కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పర్యటించింది. కుక్కునూరు మండలం దాచారం పునరావాస కాలనీని సందర్శించిన మంత్రులు.. అక్కడ నిర్వాసి తులకు అందుతున్న ప్రభుత్వ సహాయాన్ని పరిశీలించారు. సహాయ కార్యక్రమాలపై బాధితు లు, అధికారులను ముఖాముఖి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా పునరావాస కాలనీల్లో ఉన్న సమస్యలను బాధితులు మంత్రుల దృష్టికి తెచ్చారు. అనంతరం అక్కడి నుంచి వేలేరుపాడు మండలం కన్నాయిగుట్ట చేరుకున్న మంత్రులు గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. ఉద్ధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముంపు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రస్తుతం పునరావాస కాలనీల్లో తలదాచుకుం టున్న వరద బాధితులకు ప్రభుత్వం తరపున నిత్యావసరాలు అందిస్తున్నామని, వరద తగ్గిన తర్వాత ఒక్కో కుటుంబానికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

# నీతి అయోగ్ సమావేశానికి నితీష్‌కుమార్ గైర్హాజరు

న్యూఢిల్లీ జూలై 27,ఆంధ్రాపవర్: నేడు ఢిల్లీలో జరిగిన నీతి అయోగ్ సమావేశానికి బీహార్ సిఎం నితీష్‌కుమార్ గైర్హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం బీహార్‌కు ప్రత్యేక హోదా కల్పించనందు వల్లే.. నితీష్ కుమార్ ఈ



సమావేశానికి హాజరుకాలేదని తెలుస్తోంది. అయితే కేంద్రంలో ఎన్‌డిఎ సంకీర్ణ ప్రభుత్వంలో జెడియు మిత్ర పక్ష పార్టీగా ఉంది. ఆ పార్టీ అధినేతే.. ప్రధాని అధ్యక్షతన జరిగే నీతి అయోగ్ సమావేశానికి హాజరుకాకపోవడం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు మరో మిత్రపక్ష పార్టీగా ఉన్న టిడిపి నుంచి ఏపీ సిఎం చంద్రబాబు ఈ సమావేశానికి హాజరయ్యారుకాగా, బీహార్‌కు ప్రత్యేక హోదా కల్పించాలని గత కొన్నేళ్లుగా ఆ రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. అయితే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా కల్పించడానికి కుదరదని చెప్పి.. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో బీహార్‌కు సుమారు 60 వేల కోట్ల వరకు కేటాయించింది.

# నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : ఇండియా యువశక్తి నిండిన దేశమని, దేశ మానవ వనరులు యావత్ ప్రపంచానికి ఆకర్షణగా నిలిచాయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు బహిష్కరణతో వెలవెలబోయిన ఈ సమావేశంలో ప్రధాని మాట్లాడుతూ, ఇండియా యువశక్తితో కూడిన దేశమని, ఇక్కడి మానవ వనరులు యావత్ ప్రపంచానికి ఆకర్షణగా నిలిచాయని అన్నారు. వికసిత్ భారత్ –2024 విజన్‌ని ముందుకు తీసుకెళ్లేందుకు నీతి ఆయోగ్ తొమ్మిదో పాలక మండలి సమావేశం శనివారం నాడిక్కడ రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో జరిగింది. దీనికి అధ్యక్షత వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ . నైపుణ్యాలు, పరిశోధనలు, సరికొత్త ఆవిష్కరణలు, ఉద్యోగాలకు అవసరమైన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. అన్ని రాష్ట్రాల సమిష్టి కృషితో వికసిత్ భారత్ %–% 2047 సాధించగలమని అన్నారు. ఈ దిశగా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి ఇది తొలి మెట్టు అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ అనేది ప్రతి భారతీయుడి ఆశయమని, అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను రూపొందించేందుకు సరైన దిశలోనే పయనిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాలు, ప్రజలతో నేరుగా అనుసంధానం అయి ఉన్నందున, ఈ లక్ష్యాన్ని సాధించడంలో క్రియాశీల పాత్ర పోషిస్తాయని వివరించారు. నీతి ఆయోగ్ పాలక మండలి 9వ భేటీలో మోడీ ప్రసంగించారు. వందేళ్లలో ఒకసారి వచ్చే మహమ్మారిని ఓడించామని అన్నారు.. అంతర్జాతీయ పెట్టుబడులకు అనుకూలంగా మన విధానాలు మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సెలవిచ్చారు.

# గాజా పాఠశాలపై ఇజ్రాయిల్ దాడి.. 30 మంది మృతి



గాజాస్ట్రిప్: గాజాపై ఇజ్రాయిల్ దాష్టీకాలు కొనసాగుతూనే ఉన్నాయి. శనివారం సెంట్రల్ గాజాలోని ఒక పాఠశాలపైన, ఆసుపత్రిపైన జరిపిన బాంబు దాడిలో 30 మంది మరణించారు. 100 మందికి పైగా గాయపడ్డారు. గాజాలో కాల్పుల విరమణ గురించి అంతర్జాతీయ మధ్యవర్తులతో చర్చలు జరపడానికి ఒక రోజు ముందు ఇజ్రాయిల్ ఈ కిరాతకానికి పాల్పడడం గమనార్హం. కాల్పుల విరమణపై ఇటలీలో అమెరికా, ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తులతో ఇజ్రాయిల్ అధికారులు ఆదివారం చర్చలు జరపనున్నారు. గత నాలుగు రోజుల్లో లక్షా 86వేల మంది పాలస్తీనీయులను ఇజ్రాయిల్ సైన్యం ఖాళీ చేయించింది. ఇంతలోనే వైమానిక బాంబు దాడులకు దిగడంతో ఖాన్ యూనిస్‌లో అనేక మంది చిక్కుకుపోయారని ఐరాస మానవతా సహాయక సంస్థ ప్రత్యేక దూత ఆందోళన వ్యక్తం చేశారు. మరో వైపు సంపూర్ణ విజయం సాధించేవరకు గాజాపై దాడి ఆపేది లేదని యుద్ధ నేరస్తుడైన నెతన్యాహు హూంకరించాడు.

## కష్టాల్లో ఉన్న నిర్మాతల సంక్షేమం కోసమే ఖర్చు చేసాం: విశాల్



స్టార్ హీరో విశాల్ తెలుగు వాడే అయినా కానీ కోలీవుడ్ లో చక్రం తిప్పుతూ నిరంతరం వార్తల్లో నిలుస్తుంటాడు. తమిళ సినీపరిశ్రమ రాజకీయాల్లో అతడు ఒక భాగం. అక్కడ నడిగర సంఘం, నిర్మాతల మండలి (టిఎఫ్‌పిసి)లో కీలక బాధ్యతల్ని నిర్వర్తించాడు గతంలో. విశాల్ డేరింగ్ డెసిషన్స్, చొరవ, తెగువ గురించి కోలీవుడ్ మీడియా చాలా కథనాలు ప్రచురించింది. ఇదిలా ఉంటే తమిళ నిర్మాతల మండలి టిఎఫ్‌పిసి ప్రస్తుత అధ్యక్షుడైన శ్రీ తేనాండాళ్ ఫిలిమ్స్ మురళీ రామస్వామి అండ్ టీమ్ నుంచి విశాల్ పై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. 2017లో కౌన్సిల్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో విశాల్ నిధులను దుర్వినియోగం చేశాడన్న ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు విశాల్‌పై విచారణకు కౌన్సిల్ ఆదేశించింది. విశాల్‌తో పనిచేసే నిర్మాతలు, సాంకేతిక నిపుణులు అసోసియేషన్‌ను సంప్రదించాలని కౌన్సిల్ అభ్యర్థించింది. తమిళ నిర్మాతల మండలి TFPC ప్రకటన సారాంశం ఇలా ఉంది. 2017-2019 సీజన్‌కి తమిళ నిర్మాతల సంఘం అధ్యక్షుడిగా పనిచేసిన శ్రీ విశాల్‌పై వచ్చిన ఆరోపణల ఆధారంగా తమిళనాడు ప్రభుత్వం 2019లో ప్రత్యేక అధికారిని నియమించింది. ఖాతాలను విశ్లేషించిన తర్వాత సంఘం నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆడిటింగ్ నివేదిక వెల్లడించింది. దీని ఫలితంగా కౌన్సిల్ బ్యాంక్ డిపాజిట్ల నుండి రూ.7.5 కోట్లు ... 2017-2019 ఆదాయం మరియు వ్యయం నుండి రూ.5 కోట్లు సహా మొత్తంగా సుమారు రూ.12 కోట్ల నష్టం వాటిల్లింది. దుర్వినియోగమైన నిధులను తిరిగి ఇవ్వాలని శ్రీ విశాల్‌కు పలుమార్లు సందేశాలు పంపినా కానీ అతడి నుంచి ఎలాంటి స్పందన రాలేదు- అని నోట్‌లో పేర్కొన్నారు. అయితే దీనికి విశాల్ ప్రతిస్పందిస్తూ చేసిన వ్యాఖ్యలు కూడా సంచలనం అయ్యాయి. తనను ఎవరైనా ఆపాలని చూసినా తన పనిని ఆపనని, యథావిధిగా సినిమాలు నిర్మిస్తానని విశాల్ తన ప్రకటనలో ప్రతి సవాల్ విసిరాడు. సినిమాలు తీయని వాళ్లే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని కూడా అన్నాడు.

సినీ వాయిస్ CINEMA

## క్వీన్ అనేలా ఆ హొయలు..



టాలీవుడ్ బుల్లితెరపై తనదైన శైలి, అందంతో ప్రేక్షకులను మైమరిపిస్తున్న అందాల బొమ్మ అనసూయ భరద్వాజ్. న్యూస్ రీడర్ గా కెరీర్ ప్రారంభించిన ఈ బ్యూటీఫుల్ యాంకర్, జబర్దస్త్ కామెడీ షో ద్వారా బుల్లితెరపై యాంకర్ గా మంచి పేరు తెచ్చుకుంది. యాంకరింగ్ తోనే కాదు, నటిగా కూడా తన ప్రతిభను నిరూపించుకుంది అనసూయ. అనసూయ వెండితెరపై నటిగా అడు గుపెట్టిన కొత్తలోనే మంచి క్రేజ్ అందుకుంది. ఆమెకి మంచి పేరు తీసుకు వచ్చిన సినిమాల్లో "క్షణం" ఒకటి. ఈ చిత్రం అనసూయ నటనకు విమర్శకుల ప్రశంసలు తెచ్చిపెట్టింది. ఆ తర్వాత "రంగస్థలం" సిని మాలో రంగమ్మత్తగా నటించి, తార స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. ఈ పాత్ర ద్వారా అనసూయ తన నటనలో ఉన్న వైవిధ్యాన్ని ప్రదర్శించి, ప్రేక్షకులను ఆకట్టుకుంది. "పుష్ప" సినిమాలో కీలక పాత్రలో నటించిన అనసూయ, ఈ చిత్రం సీక్వెల్ "పుష్ప: ది రూల్" లో కూడా నటిస్తోంది. అంతే కాకుండా, అనసూయ ఇతర భాషలలో మరో రెండు సినిమాలతో బిజీగా ఉంది. అలాగే, వెబ్ సీరీస్ లలో కూడా నటిస్తూ తన కెరీర్ ను విస్తరిస్తోంది. అనసూయ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తన ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ ఉంటుంది. ముఖ్యంగా, తన ఫ్యామిలీతో కలిసి వెకేషన్ కి సంబంధించిన ఫోటోలు పోస్ట్ చేయడం అనసూయకు అలవాటు. అనసూయ తనపై ఎవరైనా విమర్శలు చేస్తే, దానికి వెంటనే స్పందిస్తూ సోషల్ మీడియాలో రియాక్ట్ అవుతుంది. ఈ నైజం ఆమెను అభి మానులకు మరింత దగ్గర చేస్తోంది. అంతేకాకుండా, తన గ్లామర్ ఫోటోలతో కూడా అభిమానులను ఆకట్టుకుం టోంది. తాజాగా అనసూయ మరోసారి తన గ్లామర్ తో ఫాలోవర్స్ కు షాక్ ఇచ్చింది. అందంగా ముస్తాబై దిగిన ఫోటోలు తన ఇన్‌స్టాగ్రామ్ లో పంచుకుంది. ఈ ఫోటోలలో అనసూయ అందం నెటిజన్లను ఆకట్టుకుంది. అనసూయ లుక్స్ అభిమానులను సర్ప్రైజ్ చేసు న్నాయి. ఆమె అందం, అభినయం అభిమానులను మరింత ఆకటు ్టకుంటు న్నాయి. బ్లాక్ కలర్ స్టైలిష్ డ్రెస్ లో గ్లామర్ క్వీన్ లా కనిపిస్తోందని ఫాలోవర్స్ పాజిటివ్ గా కామెంట్ చేస్తు న్నారు. ఒక చేతిలో బ్యాగ్ పట్టుకొని వయ్యారంగా నిలబడిన తీరు మరింత ఎట్రాక్ట్ చేస్తోంది. ఆమె ఎలాంటి స్టిల్ ఇచ్చినా బ్యూటీఫుల్ అనేలా ఉంటుంది అని మరోసారి రుజువు చేసింది. ప్రస్తుతం అనసూయ "పుష్ప 2" చిత్రంతో పాటు

## మెగా హీరో సిక్స్ ప్యాక్ ప్రయోగం



తెలుగు సినిమా పరిశ్రమలో సహాయగుణం కలిగిన వారిలో సాయిధరమ్ తేజ్ పేరు గట్టిగానే వినిపిస్తుంది. తాజాగా, తన సహాయంతో ప్రముఖ నటి పావలా శ్యామలకు మరింత సాయం అందించి తన మానవతా కృతజ్ఞతను చాటుకున్నారు. ఆమెకు రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ చెక్‌ను ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ద్వారా ఆమెకు అందించారు. అవసరమైతే భవిష్యత్తులో మరింత సహాయం అందిస్తానని మాట ఇచ్చారు. సాయి తేజ్ కి ప్రమాదం జరిగినప్పుడు తానెంతో బాధ పడ్డానని, త్వరగా కోలుకోవాలని దేవుణ్ణి ప్రార్థించానని, ఆయన తన మొర ఆలకించారని పావలా శ్యామల కన్నీరు పెట్టుకొన్నారు. గతంలో చిరంజీవి, పవన్ కల్యాణ్‌లు సైతం తనకు సహాయపడ్డారని ఆమె గుర్తుచేసుకున్నారు. ఇక సాయి ధరమ్ తేజ్ ఇటీవల వెండితెరకు కొంత గ్యాప్ తీసుకున్నాడు. ఎవరు ఏమన్నా, అలా లేపేస్తున్న థమన్ రొటీన్ కమర్షియల్ కథలను పక్కన పెట్టి డిఫరెంట్ కంటెంట్ ఉన్న స్టోరీలను వెతికే పనిలో పడ్డాడు. ఇక తాజాగా సాయిధరమ్ తేజ్ తన ఫిజిక్ మీద మరింత శ్రద్ధ పెట్టడం ప్రారంభించారు. రోడ్డు ప్రమాదం తర్వాత ఫిజిక్‌ని పెద్దగా పట్టించుకోకపోవడం వల్ల బొద్దుగా మారిన తేజ్, ఇప్పుడు కొత్త సినిమాకు సిద్ధమవుతున్నారు. ఇక రీసెంట్ గా సెట్స్‌పైకి తీసుకెళ్లిన న్యూ సినిమాలో తను సిక్స్ ప్యాక్‌తో కనిపించనున్నారు. కథకు ఫిట్నెస్ చాలా అవసరం అని పూర్తి స్థాయిలో చేంజ్ అవుతున్నాడు. పర్ఫెక్ట్ గా క్యారెక్టర్ కు తగ్గట్టుగా ఫిట్‌నెస్ మెరుగుపర్చుకొని, బాగా తగ్గారు. రోహిత్ పి.కె దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా స్వాతంత్ర్యం రాక పూర్వం జరిగిన కథతో తెరకెక్కిస్తున్నారు. ఇందులో తేజ్ స్వాతంత్ర్య సమర యోధుడిగా కనిపించనున్నారు. ఈ పాత్రకు తగ్గట్టుగా సిక్స్ ప్యాక్ కోసం శ్రమించారు. ఈ సినిమాను దాదాపు రూ.120 కోట్ల భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇది తేజ్ కెరీర్‌లో అత్యంత ఖరీదైన సినిమా. ప్రస్తుతం హైదరాబాద్ శివార్లలో షూటింగ్ జరుగుతోంది. ఇక ఆ మధ్య తేజ్ సంపత్ నంది దర్శకత్వంలో ఒక సినిమా ఎనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. కానీ వెంటనే ఆ ప్రాజెక్టు ఆగిపోయింది. ఇక సాయి మాత్రం ఎన్ని ఆఫర్స్ వచ్చినా కూడా ఆడియెన్స్ కు డిఫరెంట్ కథలను అంధించాలని కథల విషయంలో చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ఏది పడితే అది ఓకే చేయడం లేదు. మరి రాబోయే సినిమా అతని మార్కెట్ వాల్యూని ఏ స్థాయికి పెంచుతుందో చూడాలి.

## దీపికా పదుకొణేతో ఇంటిమేట్ సీన్స్



దీపికా పదుకొణే- సిద్ధాంత్ చతుర్వేది జంటగా 'గెహ్రియాన్' చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే. రెండేళ్ల క్రితం రిలీజ్ అయిన సినిమా మంచి విజయం సాధించింది. ముఖ్యంగా దీపికా పదుకొణే-సిద్ధాంత్ మధ్య రొమాంటిక్ సన్నివేశాలు పెద్ద సంచలనమే అయ్యాయి. దీపికతో సిద్ధాంత్ ఇంటిమేట్ సన్నివేశాలపై అప్పట్లో వాడి వేడి చర్చ సాగింది. అప్పటికే పెళ్లైన దీపిక యువ నటుడితో అలాంటి సన్నివేశాల్లో నటిం చడం ఏంటని తీవ్ర విమర్శలు ఎదుర్కుంది. సోషల్ మీడియాలో వ్యతిరేకత వ్యక్తమైంది. వాటికి అమ్మడు ధీటుగా కౌంటర్ కూడా వేసింది. అయితే సిద్ధాంత్ మాత్రం ఏనాడు వీటిపై మాట్లాడింది లేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఆ ఇంటిమేట్ సన్ని వేశాల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసాడు. 'ఆ సన్నివేశాలు షూట్ చేస్తున్నప్పుడు ఒత్తిడికి గురయ్యా. కంగారు పడ్డాను. నిర్మాత కరణ్ జోహార్, మానాన్న నా పరిస్థితి అర్థం చేసుకున్నారు. ఆ రోజు మా నాన్నచెప్పిన మాటలు ఇంకా గుర్తున్నాయి. గొప్ప సంస్థ, దర్శకులతో పనిచేసే అవకాశం వచ్చినప్పుడు సంతోషంగా చేయాలి. ఇలాంటి అవకాశం కోసం ఎంతో మంది ఎదురు చూస్తున్నారు. వాళ్లందర్నీ దాటి అవకాశం నీకొచ్చింది. ఇంకెందుకు ఆలోచి స్తున్నావ్ అని ప్రోత్సహించారు. కరణ్ సైతం అదే విషయంచెప్పారు.

క్రీడా వాయిస్

## పారిస్ ఒలింపిక్స్ లో బీహార్ ఎమ్మెల్యే.. !

### స్వర్ణ పతకంపైనే గురి..



విశ్వక్రీడల వేదిక అయిన ఒలింపిక్స్ కు ఈసారి ఫ్రాన్స్ రాజధాని పారిస్ ఆతిథ్యమిస్తోంది. ఇందులో అదృష్టం పరీక్షించుకునేందుకు భారత్ తో పాటు వివిధ దేశాల క్రీడాకారులు ఇప్పటికే పారిస్ కు చేరుకుంటున్నారు. ఈ నెల 26న ప్రారంభమైన ఈ ఒలింపిక్స్ ఆగస్టు 11తో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ మెగా టోర్నీలో పాల్గొనేందుకు భారత్ నుంచి కూడా క్రీడాకారులు తరలివెళ్లారు. వీరిలో ఒకరు మాత్రం అందరి కంటే ప్రత్యేకం. ఆమె పేరే శ్రేయసీ సింగ్. బీహార్ లో బీజేపీ ఎమ్మెల్యే శ్రేయసీ సింగ్ ఈసారి పారిస్ ఒలింపిక్స్ లో అదృష్టం పరీక్షించుకుంటున్నారు. షూటింగ్ విభాగంలో శ్రేయసి పోటీ పడుతున్నారు. ఈనెల 30, 31 తేదీల్లో జరిగే షూటింగ్ ఈవెంట్ లో శ్రేయసి పాల్గొనబోతున్నారు. దీంతో రాజకీయాల్లో ఉంటూ అంతర్జాతీయ టోర్నీలో పాల్గొంటున్న క్రీడాకారిణిగా శ్రేయసి రికార్డుల్లో చోటు సంపాదించబోతున్నారు. ఆమె బీహార్ నుంచి ఒలింపిక్స్ లో పోటీపడుతున్న తొలి అథ్లెట్. అంతే కాదు ఒలింపిక్స్ లో పాల్గొంటున్న తొలి ప్రజాప్రతినిధి కూడా. ఈసారి పారిస్ ఒలింపిక్స్ లో స్వర్ణపతకం సాధించడమే లక్ష్యంగా ఆమె పోటీపడుతున్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి విజయం: రెపిఛేజ్‌కు క్వాలిఫై 2020లో జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి జముయ్ నియోజకవర్గం నుంచి తొలిసారి పోటీ చేసి గెలిచిన శ్రేయసీ సింగ్ స్వతహాగా షూటర్. ఆమె మాజీ కేంద్రమంత్రి దిగ్విజయ్ సింగ్, మాజీ ఎంపీ పతుల్ కుమారి దంపతుల కుమార్తె. ఓవైపు షూటర్ గా రాణిస్తూనే మరోవైపు రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్న ఆమె ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు. 2014 గ్లాస్ గో కామన్వెల్త్ క్రీడల్లో సిల్వర్ మెడల్ సాధించిన శ్రేయసీ సింగ్.. 2018లో గోల్డ్ కోస్ట్ వేదికగా జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించి సత్తా చాటుకున్నారు. 2014 ఆసియా క్రీడల్లో షూటింగ్ డబుల్ ట్రాప్ ఈవెంట్ లో బ్రాంజ్ మెడల్ కూడా సాధించారు. 2018లో కామన్వెల్త్ మెడల్ సాధించాక అర్జున అవార్డు కూడా లభించింది.

## వైభవంగా పారిస్ ఒలింపిక్స్

### భారీ వర్షంలో తళుక్కుమన్న పీవీ సింధు, ఆచంట



ఒలింపిక్స్ 2024 అంగరంగ వైభవంగా ఆరంభం అయ్యాయి. 16 రోజుల పాటు కొనసాగనున్నాయి. ఆగస్టు 11వ తేదీన ముగుస్తాయి. నాలుగేళ్లకోసారి జరిగే ఈ క్రీడోత్సవాలు చివరిసారిగా 2020లో ముగిశాయి. టోక్యో దీనికి ఆతిథ్యాన్ని ఇచ్చింది అప్పట్లో.

వందేళ్ల తరువాత.. ఇప్పుడు పారిస్ దీనికి వేదిక అయింది. ఒలింపిక్స్‌కు ఫ్రాన్స్ ఆతిథ్యాన్ని ఇవ్వటం వందేళ్ల తరువాత ఇదే తొలిసారి. ఓపెనింగ్ సెలెబ్రేషన్స్ ఆరంభం కావడానికి కొన్ని గంటల ముందు నుంచే పారిస్ వర్షం కురిసింది. మధ్యాహ్నం తుంపర్లతో ఆరంభమైన వాన.. గేమ్స్ ఆరంభం అయ్యే సమయానికి జడివానగా మారింది. భారీ వర్షంలోనే పారిస్ సీన్ నదిలో ఓపెనింగ్ సెరెమని ర్యాలీ కొనసాగింది.

ఈ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత అథ్లెట్ల బృందానికి బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, టేబుల్ టెన్నిస్ ఐకన్ శరత్ కమల్ ఆచంట ఫ్లాగ్ బేరర్లుగా వ్యవహరించారు. సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయారు వారిద్దరూ. మొత్తంగా భారత్ తరఫున 117 మంది అథ్లెట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. అమెరికన్ పాప్ సింగర్ లేడీ గాగా, ఫ్రెంచ్-మిలానియన్ సింగర్ కమ్ సాంగ్ రైటర్ అయా నకుమురా, ఫ్రెంచ్ యాక్సెల్లె సెయింట్ సిరెల్.. తమ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టారు. యాక్సెల్లె సెయింట్ సిరెల్.. ఆ దేశ జాతీయ గీతాన్ని ఆలపించారు. విషెస్ తెలిపిన ప్రధాని.. పారిస్ ఒలింపిక్స్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అథ్లెట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. మరిన్ని పతకాలను తీసుకుని రావాలని ఆకాంక్షించారు. ప్రతి క్రీడాకారుడు దేశానికి గర్వకారణం కావాలని పేర్కొన్నారు. దేశ ప్రజల్లో స్ఫూర్తినింపేలా అత్యుత్తమ విజయాలను సాధించాలని కోరారు.

మధ్యాహ్నం తొలి ఈవెంట్.. పారిస్ ఒలింపిక్స్‌లో భాగంగా మధ్యాహ్నం 2 గంటలకు తొలి స్పోర్ట్స్ ఈవెంట్ ఆరంభం కానుంది. ఆర్టిస్టిక్స్ జిమ్నాస్టిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బీచ్ వాలీబాల్, బాక్సింగ్, సైక్లింగ్ బోర్డ్, ఈక్వెస్ట్రియన్, ఫెన్సింగ్, సాకర్, హ్యాండ్‌బాల్, హాకీ, జుడో, షూటింగ్, స్కేట్‌బోర్డింగ్, టేబుల్ టెన్నిస్ వంటి ఈవెంట్లు తొలి రోజున షెడ్యూల్ అయ్యాయి.

## పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి విజయం



ఒలింపిక్స్ 2024 అంగరంగ వైభవంగా ఆరంభం అయ్యాయి. 16 రోజుల పాటు కొనసాగనున్నాయి. ఆగస్టు 11వ తేదీన ముగుస్తాయి. నాలుగేళ్లకోసారి జరిగే ఈ క్రీడోత్సవాలు చివరిసారిగా 2021లో ముగి శాయి. ఇప్పుడు పారిస్ దీనికి వేదిక అయింది. ఒలిం పిక్స్‌కు ఫ్రాన్స్ ఆతిథ్యాన్ని ఇవ్వటం వందేళ్ల తరువాత ఇదే తొలిసారి. ఓపెనింగ్ సెలెబ్రేషన్స్ ఆరంభం కావడానికి కొన్ని గంటల ముందు నుంచే పారిస్ వర్షం కురిసింది. మధ్యాహ్నం తుంపర్లతో ఆరంభమైన వాన.. గేమ్స్ ఆరంభం అయ్యే సమయానికి జడివానగా మారింది. భారీ వర్షంలోనే పారిస్ సీన్ నదిలో ఓపెనింగ్ సెరెమని ర్యాలీ కొనసాగింది. ఈ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత అథ్లెట్ల బృందానికి బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, టేబుల్ టెన్నిస్ ఐకన్ శరత్ కమల్ ఆచంట ఫ్లాగ్ బేరర్లుగా వ్యవహరించారు. సంప్ర దాయ దుస్తుల్లో మెరిసిపోయారు వారిద్దరూ. మొత్తంగా భారత్ తరఫున 117 మంది అథ్లెట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. రోయింగ్ కేటగిరీలో భారత్ తొలి విజయాన్ని అందుకుంది. ఈ విభాగంలో స్టార్ రోవర్ బాల్‌రాజ్ పన్వర్ నాలుగో స్థానంలో నిలిచాడు. తృటిలో పతకాన్ని కోల్పోయినప్పటికీ.. నిరాశ పడాల్సిన అవసరం రాలేదు. ఆయనకు మరో అవకాశం లభించింది. మరో రౌండ్‌లో అడుగుపెట్టారు. రెపిఛేజ్‌కు అర్హత సాధించారు. పురుషుల స్కల్స్ హీట్స్ విభాగంలో బాల్‌రాజ్ పన్వర్.. 07:07.11 సెకెన్లతో నాలుగో స్థానంలో నిలిచాడు. దీనితో ఆయన రెపిఛేజ్‌కు అర్హత సాధించారు. ఆదివారం మధ్యాహ్నం 1:05 నిమిషాలకు ఆరం భం అయ్యే రెపిఛేజ్‌లో పన్వర్ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటారు.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 09246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publications, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com